రంజాన్ వేళలు

	ఇఫ్తార్	సెహరి
	శనివారం	ఆదివారం
కర్నూలు	6:34	4:58
నంద్యాల	6:31	4:59





మొదటి బహుమతి విజేతకు ఫోన్ కాల్ ద్వారా అభినందనలు తెలియజేస్తున్న కలెక్టర్ రంజిత్ బాషా, ద్వితీయ విజేతను ప్రకటిస్తున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్

ప్రజాపత్రిక ఆంధ్రజ్యోతి

- కలెక్టర్ పి. రంజిత్ బాషా
- 'ఆంధ్రజ్యోతి కార్ అండ్ బైక్ రేస్' విజేతలను ఎంపిక చేసిన కలెక్టర్, ఎస్పీ
- గూడురు పాఠకుడిని వరించిన అదృష్టం
- నంద్యాల జిల్లాకు ద్వితీయ బహుమతి
- తృతీయ విజేత కోడుమూరు వాసి

కర్నూలు కల్చరల్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): అనునిత్యం ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటున్న ఆంధ్రజ్యోతి ప్రజాపత్రికగా ఖ్యాతిగడించిందని కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. ఆంధ్రజ్యోతి దినపత్రిక నాలుగు నెలలుగా నిర్వహించిన 'కార్ అండ్ బైక్ రేస్' విజేతలను కలెక్టర్ పి.రంజిత్‌కుమార్, ఎస్పీ విక్రాంత్ పాటిల్ లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రజ్యోతి దినపత్రిక పాఠకులకు మరింత చేరువయ్యేలా కార్ అండ్ బైక్ రేస్ కూపన్లు ఏర్పాటు చేసి, వారికి మంచి బహుమతులు అందజేయడం ప్రశంసనీయమని అన్నారు. కలెక్టర్ రంజిత్ బాషా పదివేలకు పైగా ఉన్న కూపన్ల నుంచి ఒక కూపన్ తీసి మొదటి బహుమతి 'బైక్' గెలుపొందిన విజేత డి.వీరేష్ కుమార్ (గూడూరు)ను ప్రకటించారు. అనంతరం కూపన్‌లోని సెల్ నెంబరు ద్వారా విజేతతో కలెక్టర్ మాట్లాడి అభినందించారు. ఎస్పీ విక్రాంత్ పాటిల్ మరో కూపన్‌ను తీసి ద్వితీయ బహుమతి 'రిఫ్రిజిరేటర్' గెలుపొందిన విజేత నంద్యాలకు చెందిన పి.శంకర నారాయణను ప్రకటించారు. విజేతతో ఎస్పీ ఫోన్ చేసి అభినందించారు. ఆంధ్రజ్యోతి ఉమ్మడి కర్నూలు జిల్లా బ్రాంచ్ మేనేజర్ ఎ.లక్ష్మన్ ఒక కూపన్ తీసి తృతీయ బహుమతి 'ఎల్ఈడీ టీవీ' గెలుపొందిన చాకలి వెంకటేశ్వర్లు (కోడుమూరు)ను ప్రకటించారు. జిల్లా బ్రాంచ్ మేనేజర్ ఎ.లక్ష్మన్ మాట్లాడుతూ జిల్లాలో పోటీకి వచ్చిన కూపన్లను విజయవాడలో జరిగే రాష్ట్ర పోటీలకు పంపిస్తామని, అక్కడ తీసిన లక్కీ డ్రాలో కారును గెలుచుకున్న విజేతను ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి డిప్యూటి సర్క్యులేషన్ మేనేజర్ సోమశేఖర్ రెడ్డి, ఆంధ్రజ్యోతి ఎడిషన్ ఇన్‌చార్జి చల్లా నవీన్‌కుమార్ నాయుడు, బ్యూరో ఇన్‌ఛార్జి గోరంట్ల కొండప్ప, నంద్యాల స్టాఫ్ రిపోర్టర్ గోపాలకృష్ణ, ఏబీఎన్ స్టాఫ్ రిపోర్టర్ సుంకన్న, యాడ్స్ మేనేజర్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



పాఠకులకు ప్రోత్సాహం: ఎస్పీ విక్రాంత్ పాటిల్

ఏ దినపత్రిక చేయలేని విధంగా పాఠకులను ఆంధ్రజ్యోతి ప్రోత్సహిస్తోందని ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. లక్కీ కూపన్ల ద్వారా పాఠకులను బహుమతుల ద్వారా ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. వార్తలు నిక్కచ్చిగా, నిర్భయంగా రాస్తూ దమ్మున్న పత్రికగా ఆంధ్రజ్యోతి, దమ్మున్న చానెల్‌గా ఏబీఎన్ నిలుస్తోందని కొనియాడారు.

కన్సోలేషన్ విజేతల వివరాలు 7లో...

కలెక్టర్ ఫోన్ చేశారు..



కార్ అండ్ బైక్ రేస్ లక్కీ డ్రాలో ప్రథమ బహుమతిగా బైక్ గెలుచుకున్నట్లు కలెక్టర్ నుంచి ఫోన్ వచ్చింది. ఒక్కసారిగా షాక్‌కు గురయ్యా. నా ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఆంధ్రజ్యోతి దిన పత్రికను సంవత్సరం చందా ద్వారా తీసుకున్నా. ఆంధ్రజ్యోతి పత్రిక అంటేనే గుర్తుకొచ్చేది నిఖార్సయిన జర్నలిజం. అనునిత్యం ప్రజల సమస్యలను ప్రచురించి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారు. బైక్ గెలుచుకున్నట్లు నాకు ఫోన్ ద్వారా విషయం తెలియగానే బంధువులకు, స్నేహితులకు చెప్పి ఆనందాన్ని పంచుకున్నా.

- దమాం వీరేష్, గూడూరు, ప్రథమ(బైక్) విజేత

చాలా ఆనందంగా ఉంది



ఆంధ్రజ్యోతి కార్ అండ్ బైక్ రేస్ లక్కీ డిప్‌లో మూడో బహుమతిని అందుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఆంధ్రజ్యోతి న్యూస్ చదవడం అంటే చాలా ఇష్టం. 5 సంవత్సరాల నుంచి ఆంధ్రజ్యోతి పత్రికను మాత్రమే చదువుతున్నారు. అందులో వచ్చే వార్తలు తనను చాలా ఆకట్టుకుంటాయి. ఇలాంటి పత్రికలో ప్రతి ఏడాది కార్ అండ్ బైక్‌రేస్ అంటూ కూపన్లు రిలీజ్ చేయడం మరింత ఆనందం వేసింది. ఈ ఏడాది ఎలాగైనా బహుమతిని అందుకోవాలని కూపన్లు జాగ్రత్తగా దాచుకొని పంపించాను. మూడో బహుమతిగా ఎల్ఈడీ టీవీని గెలుచుకున్నట్లు నేరుగా కలెక్టర్ ఫోన్ చేయడం నా జీవితంలో మరిచిపోలేని అనుభూతి.

- సి.వెంకటేశ్వర్లు, కోడుమూరు, తృతీయ(ఎల్ఈడీ టీవీ) విజేత

చాలా సంతోషంగా ఉంది



సుదీర్ఘకాలంగా ఆంధ్రజ్యోతి పత్రికను చదువుతున్నా. ప్రజాసమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడానికి తగిన ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇందువల్ల ప్రజలకు మరింత చేరువగా ఉండడం నాకు నచ్చింది. అందుకే పది సంవత్సరాలుగా అభిమాన పాఠకుడిగా ఉంటున్నాను. ఆరు సంవత్సరాలుగా ఆంధ్రజ్యోతి కూపన్లు పంపుతున్నా. శనివారం తీసిన డ్రాలో అదృష్టవశాత్తు ద్వితీయ బహుమతికి ఎంపిక చేశారని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ నాకు ఫోన్ ద్వారా తెలియజేసి అభినందించారు. రిఫ్రిజిరేటర్ వస్తుందని తెలియజేశారు. కార్మికుడిగా పనిచేసే నాకు ఇలాంటి అదృష్టం దక్కడం ఆనందంగా ఉంది.

- పువ్వాడ శంకర నారాయణ, నంద్యాల, ద్వితీయ(రిఫ్రిజిరేటర్) విజేత

కష్టపడితేనే లక్ష్యాన్ని చేరుకుంటారు

- హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బీఎస్ భానుమతి



కర్నూలులో ప్రసంగిస్తున్న జస్టిస్ బీఎస్ భానుమతి

కర్నూలు లీగల్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): న్యాయవాదులు కష్టపడి పని చేస్తేనే తమ లక్ష్యాలను సాధిస్తారని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బీఎస్ భానుమతి అన్నారు. శనివారం రాత్రి కర్నూలు జిల్లా కోర్టు ఆవరణలో జరిగిన బార్ అసోసియేషన్ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బీఎస్ భానుమతి, జస్టిస్ కె.శ్రీనివాసరెడ్డి, జస్టిస్ ఎస్.హరినాథ్, జస్టిస్ ఏ.హరిహరనాథశర్మ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. అంతకుముందు పాఠశాల బాలబాలికలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆ తర్వాత న్యాయవాదులకు నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు న్యాయమూర్తులు ప్రధానం చేశారు. ఉదయం న్యాయాధికారుల సమీక్ష సమావేశాన్ని జస్టిస్ బీఎస్ భానుమతి ప్రారంభించారు. ఈ సందర్భంగా జస్టిస్ భానుమతి మాట్లాడుతూ న్యాయమూర్తులు కానీ, న్యాయవాదులు కానీ.. తమ లక్ష్యాలను చేరుకోవాలంటే కష్టపడి పని చేయాలని, దానికి మించిన మరో ప్రత్యామ్నాయం లేదన్నారు. కర్నూలు జిల్లా నుంచి చాలా మంది న్యాయమూర్తులుగా రాణించారన్నారు. జూనియర్ న్యాయవాదులు తమ వృత్తిలో రాణించాలంటే సీనియర్ న్యాయవాదులను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని పలు బార్ అసోసియేషన్లు వచ్చిన విజ్ఞాపన పత్రాల మేరకు న్యాయపరంగా

మిగతా 7లో...

కేజీబీవీల్లో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

కర్నూలు ఎడ్యుకేషన్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : 2025-26 విద్యాసంవత్సరానికి గాను జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో 6వ తరగతిలో, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఎస్ఎస్ఏ ఏపీసీ డి. శ్రీనివాసరావు శనివారం తెలిపారు. జిల్లాలో 26 కేజీబీవీలలో 6వ తరగతి, ఇంటర్ ప్రథమ సంవత్సరం, అలాగే 7, 8, 9, 10 తరగతుల్లో చేరడానికి దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. అనాథ పిల్లలు, బడిబయట పిల్లలు, డ్రాపౌట్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న బాలికలు మాత్రమే దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ముస్లిం మైనార్టీ విద్యార్థినులకు కల్లూరు, ఆదోనిలలో ప్రత్యేక పాఠశాలలు ఉన్నాయని అన్నారు. 22 నుంచి మే 11వ తేదీ వరకు ఆన్‌లైన్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు సమీపంలోని కేజీబీవీ ప్రిన్సిపాల్స్‌ను లేదా జిల్లా కేంద్రంలోని సమగ్ర శిక్ష కార్యాలయంలో డీసీడీవో అధికారి ఫోన్ నెంబర్ 9000204936లో సంప్రదించాలని ఆయన తెలిపారు.

పది పరీక్షలకు 8 మంది గైర్హాజర్

కర్నూలు ఎడ్యుకేషన్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో భాగంగా శనివారం సంస్కృతం సబ్జెక్టు పరీక్షకు 8 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు డీఈవో శామ్యూల్ పాల్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగలేదని, మాల్ ప్రాక్టీసు కేసులు నమోదు కాలేదని అన్నారు. పరీక్షలు పకడ్బందీగా జరిగినట్లు ఆయన తెలిపారు.

ఎండు మిర్చి ధర క్వింటా రూ.10,306



ఆదోని వ్యవసాయ మార్కెట్‌కు విక్రయానికి వచ్చిన ఎండు మిర్చి బస్తాలు

ఆదోని అగ్రికల్చర్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఎండు మిర్చి ధర శనివారం క్వింటా గరిష్ఠంగా రూ.10,306 పలికింది. గత వారంతో పోల్చితే ఎండుమిర్చి ధర క్వింటానికి రూ.1500 పైగా ధర తగ్గింది. ఎండుమిర్చి ధరలు రోజురోజుకూ ధరలు పతనమవుతుండడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శనివారం 2443 బస్తాల ఎండుమిర్చి విక్రయానికి రాగా వాటి కనిష్ఠ ధర క్వింటా రూ.2,689, గరిష్ఠ ధర రూ.10,306, మధ్యధర రూ.8520 పలికింది.

మూతపడ్డ పరిశ్రమలు

- బకాయి రూ.రెండు కోట్లు



మూతబడ్డ పరిశ్రమ

ఆదోని అగ్రికల్చర్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): పురపాలక పరిధిలోని ఆస్తి పన్నుల వసూళ్లను అధికారులు వేగవంతం చేశారు. మొత్తం పన్నులు రూ.18.89 కోట్లకు గాను ఇంతవరకు రూ.9.33 కోట్లు (49.41శాతం) వసూలైంది. నెలాఖరు లోగా రు.14 కోట్ల టార్గెట్‌ను చేరుకోవాల్సి ఉంది. పారిశ్రామికంగా ఆదోనికి రెండో ముంబయిగా గుర్తింపు ఉండేది. గత పదిహేనేళ్ళల్లో పట్టణంలోని అనేక పరిశ్రమలు మూత బడటం, కొన్ని లాకౌట్‌కు గురి కావడం, మరికొన్ని బ్యాంకుల అధీనంలోకి వెళ్లడంతో దాదాపు రూ.రెండు కోట్ల దాకా ఆస్తి పన్నులు వసూలు కాకుండా నిలిచిపోయాయి. మొత్తం 37 పరిశ్రమలకు సంబంధించి పన్నులు వసూలు కాకుండా నిలిచిపోయాయి. అందులో 20 పరిశ్రమల యాజమాన్యాలు బ్యాంకులకు బకాయిలు చెల్లించని కారణంగా బ్యాంకుల ఆధీనంలోకి వెళ్లిపోవడంతో మూసివేతకు గురయ్యాయి. మున్సిపల్ కమిషనర్ కృష్ణ, రెవెన్యూ అధికారి కె.ఎండీ నాసిర్ హుస్సేన్ రెండు బృందాల వారీగా క్షేత్ర స్థాయిలో తిరుగుతూ బకాయిల వసూళ్లను వేగవంతం చేస్తున్నారు. మూతపడ్డ పరిశ్రమల నుంచి కూడా బకాయిలను వసూలు చేయడానికి ప్రయత్నాలను చేస్తున్నట్లు కమిషనర్ కృష్ణ తెలిపారు.

నీటి కుంటలతో.. సీమ సస్యశ్యామలం

- పల్లెసీమల్లో ఉపాధి పనులను వేగవంతం చేసిన కూటమి ప్రభుత్వం
- రెండు రోజుల్లో ఉపాధి బకాయిలు జమ చేస్తాం
- డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్
- పూడిచర్లలో రైతు సూర రాజన్న పొలంలో నీటి కుంట తవ్వకాలకు భూమిపూజ







సభా వేదికపై చిన్నారిని ఎత్తుకుని చిరునవ్వులు చిందిస్తున్న పవన్ కళ్యాణ్



ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎంపీ శబరి, ఎమ్మెల్యే గౌరు చరిత



ఓర్వకల్లు, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): రైతులు నీటి కుంటలు తవ్వుకుంటే రాయలసీమ సస్యశ్యామలం అవుతుందని ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ పేర్కొన్నారు. శనివారం కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం పూడిచెర్ల గ్రామంలో ఆయన రైతు సూర రాజన్న పొలంలో నీటి కుంట తవ్వకానికి భూమిపూజ చేశారు. తలకు పాగ చుట్టి.. గడ్డపార చేతపట్టి నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితలతో కలసి పనుల్లో పాల్గొన్నారు. అనంతరం పవన్‌కళ్యాణ్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసిందని అన్నారు. కూటమి ప్రభుత్వం పల్లె సీమల్లో ఉపాధి పనులు వేగవంతం చేసి, ప్రజల్లో అభివృద్ధిపై నమ్మకం పెంచిందని అన్నారు. ప్రకాశం బ్యారేజీ సామర్థ్యం 3 టీఎంసీలని, ప్రభుత్వం చేపట్టిన 1.55 లక్షల నీటి కుంటల తవ్వకాలు పూర్తి చేస్తే ఒక టీఎంసీ నీరు నిల్వ ఉంటుందని ఆయన అన్నారు. పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతం కోసం డీఎల్‌డీవో, ఎంపీడీవో, డీపీవో, డీఎల్‌పీవో, సీఈవో, ఈవోఆర్‌డీ లాంటి కేడార్లను పునఃనిర్మాణం చేసి ప్రజలకు సమర్థవంతంగా సేవలు అందించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు.

- **పల్లెపండుగలో కర్నూలు టాప్:**


పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ నిధులు సద్వినియోగం చేసుకొని జిల్లాలో రూ.75 కోట్లతో 117 కిలోమీటర్లు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టి 98 శాతం పూర్తి చేసి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని పవన్ కళ్యాణ్ కొనియాడారు. ఉపాధి కూలీల వేతన బకాయి రెండు రోజుల్లో వారి ఖాతాల్లో జమ అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. కలెక్టర్ పి. రంజిత్‌బాషా మాట్లాడుతూ ఉపాధి నిధులు రూ.160 కోట్లతో చేపట్టిన రోడ్ల పనులు 97 శాతం పూర్తి చేశామని, కూలీలకు ఉపాధి కల్పించి వేతనాల కోసం రూ.370 కోట్లు వెచ్చించామని తెలిపారు. ఎస్పీ విక్రాంత్ పాటిల్ సహా వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

-మిగతా 7లో..

తుంగభద్ర సాహిత్యం

శ్రమదానం బ్రిడ్జి నిర్మాత జన సారధి శంకరయ్య

● నంద్యాల అభివృద్ధికి పాటుపడుతున్న ఉద్యమకారుడు
● స్థానీయ చరిత్రకు అక్షర రూపం ఇచ్చిన ఎస్. మూర్తుజా



కర్నూలు కల్చరల్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): సంకల్పబలం ఉంటే అసాధ్యాలను సుసాధ్యం చేయవచ్చనడానికి జన సారధి శంకరయ్య ఉదాహరణ. యువతరానికి స్ఫూర్తినిచ్చేలా ఆయన ఉద్యమాల్లో కొనసాగుతున్నారు. నాలుగు దశాబ్దాల చరిత్రలోకి వెళితే...నంద్యాల పట్టణంలో రోడ్ల విస్తరణ సమస్య తీవ్రంగా ఉండేది. నంద్యాల-నూనెపల్లి ప్రాంతాలను కలుపుతూ శ్యామ కాలువపై 'శ్రమదానం బ్రిడ్జి'ని ఆయన నిర్మించారు. ఆయన పోరాట జీవితాన్ని వివరించే పుస్తకమే 'జన సారధి శంకరయ్య'. దీనిని నంద్యాలకు చెందిన ప్రముఖ రచయిత ఎస్ ముర్తుజా రాశారు. భగత్సింగ్ వర్ధంతి సందర్బంగా నేడు నంద్యాల్లో ఆవిష్కరించనున్నారు.

చరిత్రను రాయడం అంత సులభం కాదు. అదీ వర్తమాన చరిత్ర అయితే మరింత కష్టం. అందులోని సంఘటనలు ఇంకా అనేక మంది మనస్సులో మెదులుతూనే ఉంటాయి. వ్యక్తులు జీవించే ఉంటారు. అసత్యాలు, అభూత కల్పనలు రాయడానికి కుదరదు. ఉన్నది ఉన్నట్లు రాయాలి. అదే సమయంలో పాఠకులను ఆకట్టుకొనేలా రాయాలి. కత్తిమీద సాము లాంటి ఈ పనిలో రచయిత ఎస్ ముర్తుజా కృతార్థులు అయ్యారు. శంకరయ్య జీవితాన్ని, పోరాటాన్ని విశ్లేషిస్తూ, సంఘటనల పూర్వాపరాలు పొందుపరుస్తూ, సమగ్ర సమాచారాన్ని ఆసక్తికరంగా, ఆధారాలతో సహా మనముందు ఉంచుతూ స్థానిక చరిత్రను అద్భుతంగా రాశారు.

● జన ఉద్యమ నాయకుడు శంకరయ్య...

నంద్యాలకు చెందిన శంకరయ్య న్యాయవాది. సీపీఎంలో నిబద్ధతగల కార్యకర్తగా, నిస్వార్థ నాయకునిగా పోరాడుతున్నారు. భగత్సింగ్ ఆశయ సాధనకు, యువతను చైతన్య పరిచే ఉద్దేశంతో 'భగత్సింగ్ జాతీయ జన చైతన్య విజ్ఞాన కేంద్రం (గ్రంథాలయం) స్థాపించారు. సామాజిక సమస్యలపై నిత్యం పోరాటాలు చేసే ఆయన నంద్యాల ఎంతగా విస్తరించినా, జనసామర్థ్యం పెరిగి ఉక్కిరిబిక్కిరి అవుతున్నా, రహదారులు మాత్రం ఇరుకుగా, గుంతలతో అడుగు తీసి అడుగు వేయడం కష్టంగా ఉండేది. ఇక వర్షాకాలం అయితే నరక ద్వారాలనే గుర్తుకు తెప్పించేది. ఈ సమస్య పరిష్కారం కోసం, విశాల రహదారుల కోసం, శంకరయ్య ప్రజా ఉద్యమాన్ని ప్రారంభించారు. రెండేళ్లు అలుపెరుగకుండా విద్యార్థులను, ప్రజలను, నాయకులను, పుర ప్రముఖులను ఒకటి చేసి రోడ్ల విస్తరణ చేపట్టేలా తప్పనిసరి పరిస్థితిని ప్రభుత్వానికి కల్పించగలిగాడు. అలా రూ. 200 కోట్లతో నంద్యాల రహదారుల విస్తరణ కార్యక్రమం మొదలైంది. ఇదొక గొప్ప ప్రజా విజయం. నంద్యాల-నూనెపల్లె ప్రాంతాలను వేరు చేస్తూ చామకాలువ ఉం డేది. వర్షాకాలంలో ఈ కాలువ నిండుగా పారుతూ ప్రజలకు ఇబ్బందిగా ఉండేది. ఈ కాలువపై బ్రిడ్జి నిర్మాణానికి నడుం బిగించిన ఆయన రూపాయి రూపాయి ప్రజల నుంచి ప్రోగుచేసి, ప్రజల శ్రమదానంతో బ్రిడ్జి నిర్మించగలిగారు. ఈ బ్రిడ్జి శిలాఫలకంపై 'శ్రమదానం బ్రిడ్జి' అనే నామకరణం చేశారు. వ్యక్తి ఒక్కరే...కానీ తన చుట్టూ ఉన్న సమాజాన్ని కలుపుకుంటూ పోతే ఒక శక్తిగా మారవచ్చని శంకరయ్య నిరూపించారు. శంకరయ్య విశిష్ట వ్యక్తిత్వం, నిరాడంబర జీవితం, కలుపుగోరుతనం, నాయకత్వ లక్షణం, నిబద్ధత, ప్రజల కోసం ఏదైనా చేయాలనే తపన, విలువలతో కూడిన ప్రవర్తన, ప్రజల్లో పెంచుకున్న అపార నమ్మకం ఇవన్నీ రచయిత ముర్తుజా ఒక పద్ధతిగా ప్రవాహ శైలితో ఈ పుస్తకంలో రాశారు. స్థానిక నాయకులను, వారి పోరాటాల చరిత్రను చాలా మది విస్మరిస్తూ వుంటారు. కానీ రచయిత ఎస్ ముర్తుజా ఆ ప్రాముఖ్యతను అర్థం చేసుకొని, ఈ పుస్తకాన్ని రెండేళ్లు శ్రమించి రాశారు.



\- డాక్టర్ ఎం. హరికిషన్, కర్నూలు.

అక్షరానికో లక్ష...అతి గారాబానికి శిక్ష...!

యువకలం

అక్షరానికో లక్ష అయినా వెచ్చిస్తాం
అతి గారాబంతో చేసే అల్లరికి అడిగిన
వన్నీ కొనిస్తున్నాం
సంపాదనలో చెరోవైపు
పరుగెడుతున్నాం...
సంస్కారం నేర్పించే సమయం లేదం
టున్నాం..!

క్రమశిక్షణ గురించి మేము విచారించం...
కర్రపట్టుకుంటే మాత్రం గురువును
ప్రశ్నిస్తాం
మార్కుల జాబితాలో ముందుండేలా
వెంటపడతాం...
మా గారాబంలోని
మానసిక పరిస్థితిని
మాత్రం బడికే అప్ప
గిస్తాం..!

లలిత కళల వైపు అడు
గులు వేయనీయం...
లలితమైన మార్కుల
వైపు మొగ్గు చూపుతాం
సామాజిక మాధ్యమా
ల్లోని సాంగత్యాన్ని
దూరం చేయలేక
పోతున్నాం

సాంకేతిక ఆటల వ్యసనాన్ని అడ్డుకోలేక
పోతున్నాం...!

బడిగంట మోగినంత వరకే
బడిపంతుళ్లను గుర్తిస్తాం...
ఇంటి గంట మోగగానే
ఇలపై గురువులను మాత్రం గుర్తెరగం

మా కలల పెట్టుబడిని మాత్రం
మా గారాబాల పిల్లలు నెరవేర్చాలి
వారి కలల సాధాలను మాత్రం
కలలకే పరిమితం చేయాలి...!

అదిగదిగో... మా అతి
గారాబం నేడు
అందనంత ఎత్తుకు ఎది
గిపోయాడు...
అమ్మా నాన్నా...!
మీకు ఊహించని బహు
మతి
ఇదిగిదిగో...అంటూ
మమ్మల్ని వృద్ధాశ్రమంలో
చేర్పించాడు..!!



\- దాసరి వెంకట రమణ, కర్నూలు

నగరంలో నేడు

● నగరంలోని సప్తగిరి నగర్‌లోగల కొత్త అయ్యప్ప స్వామి ఆలయం వద్ద ఆదివారం ఉదయం 11.30 గంటలకు రోటరీ క్లబ్ ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీశైలం వెళ్తున్న 200 మంది భక్తులకు అన్నదానం ఉంటుంది. అలాగే రోటరీ క్లబ్ జోనల్ అధికారి, వీఆర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ వాసురెడ్డి సౌజన్యంతో భక్తులకు మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రోట్లరీ క్లబ్ ప్రతినిధి విజయకుమార్ తెలిపారు.

● నగరంలోని టీజీవీ కళాక్షేత్రం ఆదివారం సాయంత్రం 6.30 గంటలకు 'రామాంజనేయ యుద్ధం' వార్‌సీను ప్రదర్శన ఉంటుందని కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య తెలిపారు. రాయలసీమ రత్నం వెల్దుర్తి వెంకట నర్సు నాయుడు వర్ధంతి సందర్భంగా ఈ ప్రదర్శన ఉంటుందని, ఇందులో శ్రీరామునిగా అనంతపురానికి చెందిన ధూపం తిరుమల తేజ, ఆంజనేయునిగా విజయనగరం జిల్లాకు బొబ్బిలి నాయుడు పాల్గొంటారని ఆయన తెలిపారు.



కవితలకు ఆహ్వానం

'యువకలం' శీర్షికకు యువకవుల నుంచి 15 లైన్లకు మించకుండా కవితలను ఆహ్వానిస్తున్నాం. కవితలను పంపవలసిన చిరునామా... **'యువకలం' శీర్షిక, ఆంధ్రజ్యోతి (దినపత్రిక), ఇండస్ స్కూల్ పక్కన, గుత్తి రోడ్, పందిపాడు గ్రామం, కర్నూలు.**

తెగిన సినిమా రీల్





ఆ రోజుల్లో సినిమా చూడటం ఒక మధురానుభూతి. ముఖ్యంగా నేల టికెట్ కొని, కిక్కిరిసిన హాల్లో, ఉక్కిరిబిక్కిరి చేసే బీడీ పొగల మధ్య, ఈలలు, కేరింతల సంరంభంలో సినిమా చూసిన వాళ్లకు ఎన్నేళ్లయినా అలనాటి అనుభవం నిలిచే ఉంటుంది. ఇప్పటిలాగ అప్పట్లో ఏసీలు లేవు. ఫ్యాన్ కింద సీటు దొరకడమే కష్టం. నేల టికెట్టు, బెంచి, కుర్చీ టికెట్లు ఉండేవి. ఎక్కువ మందికి నేల టికెట్ కొనే ఆర్థిక స్తోమత ఉండేది. చీకటి పడ్డాక 7గంటలకు పరదాలు వేసి సినిమా మొదలు పెట్టేవారు. అట్లా నేల మీద కూచొని చూసిన సినిమాలు జీవితమంతా గుర్తున్నాయని అప్పటి వాళ్లు చెప్పుకొని మురిసిపోతుంటారు.

● ప్రాభవం కోల్పోతున్న థియేటర్లు
● అలనాటి సినిమా ప్రేక్షకుల ఆనందమే వేరు
● టికెట్ల కోసం కొట్లాటలు
● ఫ్యాను కింద సీటు కోసం పోటీ
● నల్లులతో యుద్ధం.. చుట్టు ముట్టే బీడీ పొగలు
● మూతపడుతున్న సినిమా హాళ్లు

గ్రాఫిక్స్ పేరుతో ఏడాదికి ఒక సినిమా :

ప్రస్తుత హీరోలు గ్రాఫిక్స్ పేరుతో ఏడాదికి ఒక్క సినిమాను కూడా రిలీజ్ చేయలేక పోతున్నారు. టీవీలు, ఓటీటీలతో పాటు సినిమా రిలీజ్ అయిన రోజే ఆన్‌లైన్‌లో దర్శనం ఇస్తున్నాయి. దీంతో చాలా మంది సినిమా ప్రేక్షకులు టాకీస్‌లకు వచ్చే వాళ్ల సంఖ్య తగ్గిపోయింది. సినిమా రిలీజ్ అయిన నెలకే ఓటీటీలో రిలీజ్ చేయడం కూడా చాలా మంది ఇండ్లలోనే టీవీలల్లో సినిమాలు చూసేస్తున్నారు. నగరలోనే కాకుండా మండల స్థాయిలో కూడా సినిమా థియోటర్లు మూతబడుతున్నాయి. ఇందులోనే కోడుమూరు మూడు టాకీస్‌లు ఉండగా ప్రస్తుతం ఒక్క టాకీస్ మాత్రమే నడుస్తోంది. ఈ పరిస్థితుల్లో అలనాటి నేల సినిమా గురించి 60 సంవత్సరాలు పైబడిన వాళ్ల మాటలు విందాం.



కోడుమూరు, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): కోడుమూరులో 1960లో అక్కినేని నాగేశ్వర రావు నటించిన కీలుగుర్రం సినిమాతో మహాత్మా టూరింగ్ టాకీస్ (పరదా టాకీస్) ప్రారంభించారు. ఆ తార్వాత ఎన్టీ రామారావు నటించిన శ్రీవెంకటేశ్వర మహాత్యం సినిమా 6నెలలు ప్రదర్శించారు. 1973లో శ్రీరామచంద్ర టాకీస్ (ఎస్ఆర్‌టీ) నిర్మించారు. ఇందులో మొదటి సినిమా సంపూర్ణరామాయణం. 1984లో శ్రీనివాస టాకీస్ నిర్మించారు. టిక్కెట్టు ధర 1960లో అణా, రెండు పైసలు మాత్రమే. ఆ తర్వాత నేల 25పైలు, బెంచి 50, కుర్చీ 75పైసలు అయ్యాయి. బెంచిలో జనం ఎక్కువైతే అదరంగా బెంచీలు, బాల్కనీలో ఇనుప కుర్చీలు ఉండేవి. బెంచి, కుర్చీలకు మాత్రమే ఫ్యాన్ సౌకర్యం ఉండేవి. నేల టిక్కెట్టు వాళ్లకు ఎక్కడో ఒక చోట ఫ్యాన్ ఉండేది. ఫ్యాన్ కింద కూచోడానికి అవకాశం దొరికితే వాడు అదృష్ట వంతుడు. ఉన్న ఫ్యాన్లు కూడా కీచ్ కీచ్ అనే శబ్దాలతో తిరిగేవి. సినిమా విశ్రాంతిలో బయట అమ్మే నిమ్మసోడ తాగడం ఒక సరదా. ఇక శనక్కాలు అమ్మేవాడు హాల్లోకి వచ్చి సినిమా చూస్తున్న జనాన్ని తొక్కుకొంటూ తన వ్యాపారాన్ని సాగించేవాడు. నాడు ఎన్టీఆర్, ఏఎన్ఆర్, కృష్ణ, శోభన్‌బాబు, చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేశ్ హీరోల సినిమాలు రిలీజ్‌కు ముందు రోజు నుంచి ఆ ఊర్లో పండుగ వాతావరణం. ఇక సినిమా టాకీసు దగ్గర అభిమానుల సందడి అంతా ఇంతా కాదు. ఎద్దుల బండ్లు, రిక్షాలపై తప్పెట్ల నడుమ ఊరేగింపుగా గజమాలలు టాకీస్ దగ్గర చేరుకొంటారు. సినిమా ఆవరణలో ఏర్పాటు చేసిన హీరో కటౌట్, పోస్టర్లకు పూల వర్షం కురిపిస్తూ గజమాలలను వేసి అభిమానాన్ని చాటుకునే వాళ్లు. సినిమా హిట్టు, సూపర్ హిట్, ఫ్లాప్ అనే తేడా లేకుండా సినిమాను చూసేందుకు అభిమానులు భారీ ఎత్తున కదలివచ్చే వాళ్లు. జిల్లా కేంద్రాలల్లో 100 రోజులు, 175 రోజులు, ఏకంగా సంవత్సరం ఆడిన సినిమాలు ఉన్నాయి. ప్రతి హీరో సినిమా ఏడాదికి 5 నుంచి 8 సినిమాలు రిలీజ్ చేసిన సందర్భాలు ఉన్నాయి. అప్పట్లో హీరో కృష్ణ ఒకే ఏడాదిలో 18 సినిమాలు రిలీజ్ చేసి రికార్డు సృష్టించారు.

టాకీస్‌లో యుద్ధాలు జరుగుతున్నా టికెట్ బుకింగ్ ఆగేది కాదు



టాకీస్ లోపల ప్రేక్షకులు ఎక్కువై యుద్ధాలు జరుగుతఎన్నప్పటికీ టికెట్ బుకింగ్ ఆగేదు కాదు. అప్పట్లో సీట్ల పరిమితి అంటూ లేదు. ఎంత మంది జనం వచ్చినా టాకీస్‌లోకి పంపించే వాళ్లు. నేల టికెట్టులో ఒకరి మీద ఇంకొకరు కూర్చొని సినిమా చూడాల్సిన పరిస్థితులు. చివరకు స్ర్కీన్ ముందు ఉన్న ఆరుగు మీద కూర్చొని సినిమా చూడాలి. తెర మీద కనిపించే నటులను చూడాలంటే తలను పైకి ఎత్తి మెడను అటూ ఇటూ ఆడిస్తూ సినిమా మొత్తం చూసే వాళ్లం. అప్పట్లో రాత్రిపూట రెండు ఆటలు మాత్రమే సినిమా ప్రదర్శించేవాళ్లు.

\- బడెసాగౌడ్, బృందావనం హోటల్ యజమాని, కోడుమూరు.

వంద రోజుల అనంతరం సినిమాలు వచ్చేవి



సినిమా రిలీజైన 100 రోజుల అనంతరం, మరి కొన్ని సినిమాలు ఏడాది తరువాత కోడుమూరుకు వచ్చేవి. రాష్ట్రమంతా ఆడిన వచ్చిన పాత ప్రింట్లు కాబట్టి కొన్ని సినిమాలు తెరపై గీతలు గీతలు వచ్చేవి. అయినా సినిమాను ఎంతో ఓపికతో చూసేవాళ్లు. ఇలాంటి సమయంలో గీతలు పడకుండా సరికొత్త కాపీ అంటూ ప్రింట్లు వాడుకలోకి తీసుకొచ్చారు. ప్రేక్షకులు సినిమా చూస్తూ బీడి, సిగరేట్లు ముట్టించి గుప్పు గుప్పుమని పొగను వదిలితే టాకీస్ మొత్తం బీడి పొగలే కనిపించేవి. బీడి తాగిన వాడికి తాగని వాడికి తేడా ఉండేది కాదు. ఒక వైపు నల్లులతో యుద్ధం చేస్తూ మరో వైపు సినిమాను ఎంజాయ్ చేసేవాళ్లం. హీరో చేసే కత్తి యుద్ధం, ఫైట్లు, పాటలకు ఆనందంతో ఎగిరిగి గంతేసి, ఈలలు, చప్పట్లు, అరుపులు మధ్య సినిమా చూస్తుంటే ఆ మజా వేరుగా ఉండేది.

\- మాదన్న, సినిమా అభిమాని, కోడుమూరు

ఆడవాళ్ల కన్నీళ్లు ఆగేవి కాదు



1973లో శ్రీరామచంద్ర టాకీస్ ప్రారంభం నుంచి ఇప్పటి వరకు ప్రొజెక్టర్ ఆపరేటర్‌గా పని చేస్తున్నాను. అప్పట్లో కథ, ఫైట్, పాటలకు డిమాండ్ ఉండేది. ఎక్కువగా కుటుంబ చిత్రాలు వచ్చేవి. కొన్ని సన్నివేశాలకు ఆడవాళ్ల కళ్లల్లో కన్నీళ్లు ఆగేవి కాదు. విలన్, శాడిస్టు భర్త, కోడలిని హింసించే అత్త మామలు తెరపై కనిపిస్తే చీవాట్లు పెడుతూ కన్నీరు పెట్టుకొనే వాళ్లు. సినిమా అయిపోయాక కళ్లు తూడుచుకుంటూ ఇంటికి పోయే వాళ్లు. ఇలాంటి సమయంలో తెరపైన పద్మనాభం, రాజబాబు, అల్లురామలింగయ్య వంటి హాస్యనటులు కనిపిస్తే మనసారా నవ్వుకొనేవారు. సినిమా మధ్యలో కరెంటు పోతే జనం పిచ్చెక్కి ఈలలు, కేకలు, ఆరుపుతో పాటు మమ్మల్ని తిట్టేరు. ఎంత అరిచి గీపెట్టినా కరెంటు వచ్చే వరకు ఆగాల్సిందే. లేదా జనరేటర్ సాయంతో సినిమాను నడిపేవాళ్లం, కొన్ని సందర్భాల్లో కరెంటు రాక, జనరేటర్ పని చేయక చివరకు ప్రేక్షకులకు పాస్‌లు ఇచ్చి ఇంటికి పంపించే వాళ్లం. మరుసటి రోజు పాస్‌లు చూపించి హాలులోని లోపలికి వెళ్లాలి.

\- మగ్బుల్, ప్రొజెక్టర్ ఆపరేటర్, ఎస్ఆర్‌టీ టాకీస్, కోడుమూరు

ప్రజల ఆదరణ లేక టాకీస్‌ను కూల్చివేశాం



మా కుటుంబ పెద్దలు 1960లో మహాత్మా టూరింగ్ టాకీస్‌ను కట్టారు. కొన్ని రోజుల అనంతరం మహాత్మా పేరు తొలగించి నబీ టూరింగ్ టాకీస్‌గా పేరు మార్చాం. గత కొన్ని సంవత్సరాలుగా పెద్ద హీరోల సినిమాలు లేక టీవీ, ఓటీటీల ప్రభావంతో థియేటర్‌కు వచ్చే వాళ్లు లేక చాలా ఆటలను నిలిపివేశాం. పని చేసే వాళ్లకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి వచ్చింది. 2024లో టూరింగ్ టాకీస్‌ను పడగొట్టి వేశాం. ఆ సమయంలో చాలా బాధ కలిగింది.

\- ఎక్బాల్, నబి టూరింగ్ టాకీస్, కోడుమూరు.

అప్పట్లో జనాన్ని అదుపు చేయలేకపోయే వాళ్ళం



అలనాడు కుటుంబ చిత్రాలకు ప్రజల నుంచి మంచి ఆదరణ ఉండేది. అప్పట్లో టాకీస్‌కు వచ్చే జనాన్ని అదుపు చేయలేకపోయాం. ఇప్పుడు ఉన్న సీట్లు కూడా నిండటం లేదు. సినిమా హిట్టా.. ఫట్టా అనే తేడా లేకుండా సినిమాను చూసేందుకు ప్రేక్షక అభిమానులు టాకీస్‌కు క్యూ కట్టే వాళ్లు. జనాన్ని అదుపు చేయలేక చివరకు పోలీసుల బలగాలను రప్పించే వా ళ్లం. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. సినిమా హిట్టు అంటే కూడా జనం థియేటర్‌కు రావడం లేదు. కొన్ని సందర్భాల్లో 10 మంది కూడా లేక షోలను నిలిపి వేసిన సందర్భాలు ఉన్నాయి.

\- వెంకట్రామిరెడ్డి, ఎస్ఆర్‌టీ, యజమాని, కోడుమూరు.



1960లో ప్రారంభించిన నబీ టూరింగ్ టాకీస్‌ను 2024లో కూల్చివేస్తున్న దృశ్యం



1973లో శ్రీరామచంద్ర టాకీస్ ప్రారంభోత్సవ ఫొటో



నిలిచిపోయిన శ్రీనివాస టాకీస్

పవన్ హామీ... గంటల్లో అమలు

● పవన్ ఎదుట బాధితుల వేడుకోలు
● సభకు తల్లిదండ్రులతో వచ్చిన దివ్యాంగులు
● ముగ్గురు దివ్యాంగులకు ఆర్థికసాయం
● ఒక్కొక్కరికి రూ.50వేలు..



బాధితుల సమస్యలను వింటున్న పవన్ కళ్యాణ్

ఓర్వకల్లు/ఎమ్మిగనూరు, మార్చి 22(ఆంధ్రజ్యోతి): అంగవైకల్యంతో బాధపడుతున్న ముగ్గురి పరిస్థితిని చూసి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చలించిపోయారు. అంగవైకల్యంతో బాధపడుతున్న పిల్లలతో వచ్చిన తల్లిదండ్రులను పవన్ కళ్యాణ్ దగ్గరకు పిలిపించుకుని వారితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఓర్వకల్లు మండలంలోని పూడిచెర్ల గ్రామ పరిధిలో ఫారంపాండ్ నిర్మాణ పనులకు ప్రారంభించి బహిరంగ సభలో వికలాంగత్వంతో బాధపడుతున్న తమ పిల్లలను ఆదుకోవాలని, సాయం చేయాలని బాధిత కుటుంబాలు డిప్యూటీ సీఎంను విన్నవించుకున్నారు. వెంటనే స్పందించిన పవన్ కళ్యాణ్ వారికి ఆర్థికసాయం చేయాలంటూ పక్కనే ఉన్న కలెక్టర్ రంజిత్ కుమార్‌ను ఆదేశించారు. ఎమ్మిగనూరు మండలం పరమాన్‌దొడ్డి గ్రామ నివాసి గొల్ల లక్ష్మన్న, గొల్ల జయమ్మ దంపతుల కుమార్తె శ్రావణి పుట్టుకతో మానసిక వైకల్యంతో బాధపడుతూ, 14 సంవత్సరాల వయస్సు వచ్చినా మంచానికే పరిమితమైంది. బాలికలో ఎదుగుదల లేక అనారోగ్యంతో ఉందని, చిన్న టీకొట్టుతో జీవనం చేస్తున్నామని ఆదుకోవాలని అభ్యర్థించారు. అలాగే ఓర్వకల్లు మండలం బైరాపురం గ్రామానికి చెందిన భాస్కర్, లక్ష్మీ దంపతులకు ఉన్న నలుగురు పిల్లల్లో జ్యోతి, చందు ఇద్దరు పుట్టుకతో వికలాంగులు. ఆర్థిక సాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ రెండు కుటుంబాల పిల్లలను చూసి చలించి అనారోగ్యంతో ఉన్న పిల్లలను ఆదుకునేందుకు తక్షణ ఆర్థిక సాయం చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కలెక్టర్‌ను ఆదేశించారు. పవన్‌కళ్యాణ్ పర్యటన ముగియగానే మధ్యాహ్నం బాధితులను కలెక్టరేట్‌కు పిలిపించి ఒక్కొక్కరికి రూ.50వేల చొప్పున రెండు కుటుంబాలకు చెందిన ముగ్గురు పిల్లలకు చెక్కులు అందించారు. తమ బాధలు విని వెంటనే ఆర్థిక సాయం చేసిన డిప్యూటీ సీఎంకు గొల్ల లక్ష్మన్న, భాస్కర్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



బాధితులకు చెక్కులు అందిస్తున్న కలెక్టర్ రంజిత్ బాషా

భారతీయ సంస్కృతిని భావితరాలకు అందించాలి

\- పద్మశ్రీ డాక్టర్ గరికపాటి నరసింహారావు



కార్యక్రమాన్ని జ్యోతిప్రజ్వలనతో ప్రారంభిస్తున్న డాక్టర్ గరికపాటి నరసింహారావు



కర్నూలు కల్చరల్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): భారతీయ సనాతన సంస్కృతిని, ధర్మాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని పద్మశ్రీ డాక్టర్ గరికపాటి నరసింహారావు అన్నారు. శనివారం సాయంత్రం నగరంలో బి. క్యాంపులో గల టీ జీ లక్ష్మీ వెంకటేశ్వర కల్యాణ మండపంలో, విజ్ఞాన సేవా సమితి (వీఎస్ఎస్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది మహోత్సవ కార్యక్రమానికి ఆయన ప్రధాన ఉపన్యాసకుడిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి మూలాలను విస్మరించవద్దని చెప్పారు. దేశంలో ఆర్ఎస్ఎస్ హిందూ ధర్మపరిరక్షణకు కృషి చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వీఎస్ఎస్ ప్రతిధులు డాక్టర్ రామశర్మ, రామిరెడ్డి, సుంకన్న, రమణారెడ్డి, రమణయ్య పాల్గొన్నారు.

లక్కీ డిప్‌లో కన్సొలేషన్ విజేతలు వీరే..



లక్కీ డిప్‌లో కూపన్లు తీస్తున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్

ఆంధ్రజ్యోతి దినపత్రిక ఆధ్వర్యంలో నిర్వహించిన 'కార్ అండ్ బైక్ రేస్' విజేతలను కలెక్టర్ పి.రంజిత్‌కుమార్, ఎస్పీ విక్రాంత్ పాటిల్ లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేశారు. అనంతరం కార్యక్రమానికి వచ్చిన పాఠకులతో కూడా కన్సోలేషన్ బహుమతులకు సంబంధించి లక్కీడిప్ నిర్వహించారు. వీరికి త్వరలోనే బహుమతులను అందజేయనున్నారు. బహుమతులు దక్కించుకున్న వందమంది విజేతల వివరాలు ఇలా..

1. జి. నాగరాజు, శ్రీనివాసనగర్, డోన్, సెల్: 9966044559.
2. యం. మనుశ్రీ, శక్తిగుడి, ఆదోని, సెల్: 8500536078
3. డి. పీర్‌బాబు, ఆర్1 7 ఏరియా, నంద్యాల, సెల్: 8985523539
4. యం. శాంతిబాయ్, విక్టోరియాపేట్, ఆదోని సెల్: 9390669763
5. పి. లక్ష్మితనుశ్రీయాదవ్, హరివరం. నంద్యాల, సెల్: 9160575654
6. యం. లోకేష్, గణాపురం, ప్రాతకోట, నందికొట్కూర్, సెల్: 9441178807
7. వై. నవీన్‌కుమార్, ఇల్లూరు నగర్, కర్నూలు, సెల్: 7306075943
8. యం. రాముడు, పెరవలి, సెల్: 9393057274
9. బి. సుజాత, పి.ఆర్ నగర్, డోన్, సెల్: 9985550426
10. టి. విద్యాసాగర్, చాగలమర్రి, సెల్: 99484506271
11. ఇ. సుధాకర్, వైఎస్‌నగర్, దుద్యాల, సెల్: 9010167653
12. సి. జురేంద్ర, తెలుగువీధి, కర్నూలు. సెల్: 9948935677
13. కె. మధు, పెద్దపాడు, సెల్: 8498893605
14. యస్. రాజేష్‌కుమార్, జుపాడుబంగ్లా, సెల్: 9916099733
15. కె. సామ్‌సూన్, శివపురం. నంద్యాల, సెల్: 9030383035
16. టి. బువనేశ్వర్‌బాబు, భగవాన్‌నగర్, కర్నూలు. సెల్: 7569561066
17. యం. లక్ష్మీదేవి. మహాత్మానగర్, కర్నూలు, సెల్: 8247562483
18. టి. ఆదిత్యారామ్, ధర్మవరం, డోన్ సెల్: 8790234828
19. యస్. హసీనా, శరీర్‌నగర్, కర్నూలు. సెల్: 6309723498
20. యస్. భరత్, నెహ్రూనగర్, సెల్: 8328519338
21. వి.సురేంద్రబాబు, బీరవోలు, ప్రాతకోట, సెల్: 9618080081
22. యస్. సలామ్‌బాష, మమతనగర్, కర్నూలు. సెల్: 9010303026
23. బి. మధుసుధాకర్, సీసంగుంతల, డోన్ సెల్: 63017 04570
24. టి. భాస్కర్, మారుతినగర్, నందికొట్కూర్, సెల్: 9441629454
25. కె. శ్రావణి, నాగేంద్రనగర్, కర్నూలు. సెల్: 9160785417
26. సి.హేమంత్‌కుమార్, బుధవారపేట, కర్నూలు. సెల్: 8897124028
27. యం సుజాత, పోస్టల్‌కాలనీ, కర్నూలు సెల్: 7382202909
28. టి. అక్షయ, దేవరబండ, డోన్, సెల్: 9676657323
29. నాగజ్యోతి, డబ్ల్యూయస్ కాలనీ, కర్నూలు. సెల్: 7989608683
30. యస్. రవికుమార్, గోరుకల్లు, నంద్యాల, సెల్: 9494223549
31. వి. శ్యామ్‌సుందర్, చిన్నమల్కాపురం, డోన్, సెల్: 9703321323
32. బి. సురేష్, నాగలాపురం, సెల్: 8919694567
33. మధు, లక్ష్మీపురం, సెల్: 7013130083
34. యస్. గిరిజ్ఞానేశ్వర్, నిర్మల్‌నగర్, కర్నూలు సెల్ : 6300998396
35. టి. రామచంద్రుడు, రాజీవ్‌నగర్, కర్నూలు. సెల్. 9014429285
36. యం. రాఘవేంద్ర, పి.ఆర్.నగర్, డోన్. సెల్: 9948809694
37. కె. జయభారతరెడ్డి, అబ్దుల్లాగ్రీన్ సిటి, నంద్యాల, సెల్: 9701921829
38. బి. నాగసుధాకర్, దేవరబండ, డోన్, సెల్: 9951458045
39. బి. రిషికుమార్, పందిర్లపల్లె, డోన్ సెల్: 9000272578
40. యస్. శైలన్‌భాష, కె.ఇ.మాదన్ననగర్, డోన్. సెల్: 9849969570
41. యస్. రమేష్, మూసపేట, మిడ్తూరు, సెల్: 9000464396
42. బి. మహేష్, చిట్యాల, క్రిష్ణగిరి, సెల్: 9989089709
43. సి.సుబ్బమ్మ, డబ్ల్యూయస్‌కాలనీ, కర్నూలు, సెల్: 9390981081
44. యస్. మహమ్మద్‌రియాన్, గట్టయ్యనగర్, కర్నూలు, సెల్: 9848409448
45. యన్. రామచంద్రయ్య, పుసులూరు, నంద్యాల, సెల్: 8897962328
46. బి. శ్రీనివాసులు, ఎమ్మిగనూరు, సెల్: 99486874105
47. బి. పవన్‌కుమార్, శ్రీనగర్‌కాలనీ, ఆదోని సెల్: 6303572674
48. జి. తేజవరప్రసాద్, శరీన్‌నగర్, కర్నూలు, సెల్: 8686180180
49. పి. వరలక్ష్మి, బి. తాండ్రపాడు, సెల్: 8555929079
50. యల్. మద్దిలేటి, బుధవారపేట,సెల్: 8886152672
51. జి. సోమశేఖర్, బనగానపల్లె, సెల్: 8790908448
52. హెచ్. వీరేష్‌కుమార్, బాలాజీకాంప్లెక్స్, నంద్యాల, సెల్: 9133500708
53. యం. హుసేన్‌అలం, గోరుకలు, నంద్యాల, సెల్: 8498814320
54. కె. మనోజ్‌కుమార్, సంజీవ్‌నగర్, బేతంచెర్ల, సెల్: 9849243129
55. యం. రామరాజు, ఇందిరానగర్, పాములపాడు, సెల్: 9652214705
56. టి. శేఖర్, బృందావనగర్‌నగర్, కర్నూలు. సెల్: 9603588407
57. సి. హరిప్రసాద్, ఫోర్త్‌క్లాస్ ఎంప్లాయిస్‌కాలనీ, కర్నూలు. సెల్: 9441689288
58. జి. లక్ష్మీరత్నమ్మ, సాయిబాబపేట, నందికొట్కూరు, సెల్: 9949210645
59. యన్. సుబ్రమణ్యం, మాతమ్ వీధి, కర్నూలు. సెల్: 83408 85655
60. టి. కీర్తిశరణ్య, అబ్బాస్‌నగర్, కర్నూలు. సెల్: 9441050530
61. బి. మల్లమ్మ, తెలుగుపేట, నంద్యాల, సెల్: 8121289767
62. డి. నవరత్నం, మిలిటరికాలనీ, కర్నూలు. సెల్: 8886524096
63. పి. లింగమయ్య, శిరువెళ్ల, సెల్: 9705081946
64. కె. నీలకంఠం, విట్టల్‌నగర్, కర్నూలు. సెల్: 9912440496
65. ఇ. దేవిక, బాబాబృందావన్‌నగర్, కర్నూలు. సెల్: 6300529938
66. సంజయ్, బుధవారపేట, కర్నూలు. సెల్: 9949123465
67. ఎ. అరవింద్, టి.ఆర్. నగర్, డోన్, సెల్: 9581784257
68. రాహుల్, విట్టల్‌నగర్, కర్నూలు. సెల్: 9676294234
69. కె.రాజశేఖర్, వాసవీ నగర్ కర్నూలు, సెల్: 9642492939
70. యన్ బాలక్రిష్ణ, చిట్యాలస్ట్రీట్, ఆత్మకూరు, సెల్: 9705191534
71. కె. ఆదిలక్ష్మి, సున్నిపెంట, శ్రీశైలం. సెల్: 94402 86087
72. బి. రాజీవ్ , సి.యస్.ఐ పాలెం, నందికొట్కూరు, సెల్: 9177977067
73. టి. సాయితేజశ్రిని, విట్టల్‌నగర్, కర్నూలు. సెల్: 9392616076
74. యం.యస్.శ్యామ్‌సుందర్, చంద్రశేఖర్‌నగర్, కర్నూలు, సెల్: 789328191.
75. ఎ. గంగాదేవి, అశోక్‌నగర్, కర్నూలు. సెల్: 7386130445
76. జి. షేక్‌చాంద్‌బాషా, బండిఆత్మకూరు, నంద్యాల, సెల్: 9652884554
77. వై.హరిత, శ్రీరామకాలని, కర్నూలు, సెల్ : 8247020996
78. జి. రమేష్, డోన్, సెల్: 7799104140
79. యు. జనార్ధన్, డోన్, సెల్: 6300188512
80. యస్. మునిస్వామి, పగిడ్యాల, సెల్: 8500784128
81. కె. చిరంజీవి, కొత్తకోట, సెల్: 9705643375
82. బి. రిషీక, నునుసురుల్లా, డోన్, సెల్: 8008908660
83. టి. అభిరామ్. ధర్మవరం, డోన్ సెల్: 8790091828
84. సి.పార్వతి, టెలికామ్‌నగర్, కర్నూలు. సెల్: 81433 56293
85. బి. శకుంతల, డోన్, సెల్: 8297474716
86. నరసింహా, బుధవారపేట, కర్నూలు. సెల్: 8341898841
87. డి. అంజనేయులు, మద్దికెర, సెల్: 8712370529
88. యం. షఫీవుల్లా, పేరువీధి, ఆత్మకూరు, సెల్: 9985631514
89. బి. ఓబులేష్, రుద్రవరం, సెల్: 94409 72240
90. యం. సి. రంగన్న, దేవనబండ, సెల్: 9966838318.
91. కె. గోవిందారావు, ఆదోని సెల్: 7075533771
92. పి. నాగలక్ష్మి, గిప్సన్‌కాలనీ, నంద్యాల, సెల్: 7396251854
93. ఎ. శారదబాయ్, మరాటీవీధి, ఆదోని, సెల్: 8522809093
94. వై రామలింగారెడి, ఎన్.జి.వో.కాలనీ, నంద్యాల, సెల్: 9985375022
95. కె. బసవేశ్వరయ్య, నందికొట్కూరు, సెల్: 99088 17303
96. సి. నాగరాజు. కార్వన్‌పేట, ఆదోని. సెల్: 9396502907
97. బి. రామక్రిష్ణుడు, విజయపురి వీధి, ఆళ్ళగడ్డ, సెల్: 94416 30005
98. యం. షాజహాన్, రామాపురం, అవుకు, సెల్: 9177 600615
99. ఆర్ నాగేశ్వరరావు, యన్.జి.వోస్‌కాలనీ, నంద్యాల, సెల్: 9177 855565
100. కె.యం. నాగేంద్రకుమార్. గాంధీనగర్, ఎమ్మిగనూరు. సెల్: 9494221166

నీటి కుంటలతో సీమ సస్యశ్యామలం



డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో ఉపాధి కూలీలు



ఫొటో ప్రదర్శన చూస్తున్న పవన్



సైడ్‌లైట్స్

- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటన అసాంతం ఈలలతో మార్మోగిపోయింది. సభలో పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ ఆయన పేరును ప్రస్తావించినప్పుడు.. తన పేరు బదులు వెంకటేశ్వరస్వామిని స్మరిస్తే పుణ్యం వస్తుందని డిప్యూటీ సీఎం చలోక్తి విసిరారు.
- ఫ్యాన్స్ ఓజీ.. ఓజీ అంటూ కేకలు వేస్తుంటే.. మేము రైతుల గురించి మాట్లాడున్నాం.. మీరు ఓజీ ఓజీ అంటారా.. మీరు జన్మలో మారరు.. అంటూనే మీరంటే నాకు ఎంతో ఇష్టం అని అభిమానులను ఉత్తేజపరిచారు.
- ఫారం పాండ్స్ తవ్వుకుంటున్న రైతులను వేదికపైకి పిలిచి పరిచయం చేశారు. రైతులు సూర రాజన్న, శివశంకర్, లక్ష్మి, చిన్నమ్మ, రేణుకమ్మలతో పవన్‌కళ్యాణ్ ఫొటోలు దిగారు.

(5వ పేజీ తరువాయి)

● వ్యవస్థలను వైసీపీ నిర్వీర్యం చేసింది

గత వైసీపీ ప్రభుత్వం వ్యవస్థలను నిర్వీర్యం చేసింది. ఇప్పుడు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ నాయకత్వంలో తిరిగి వ్యవస్థలు గాడిలో పడుతున్నాయయి. టీడీపీ ప్రభుత్వం వంద రోజుల్లో గ్రామ పంచాయతీలకు రూ.1452 కోట్లు విడుదల చేసింది. **- గౌరు చరిత, పాణ్యం ఎమ్మెల్యే**

● తాగునీటిని నిధులు ఇవ్వండి

నందికొట్కూరు నియోజకవర్గంలో తాగునీటి సమస్య పరిష్కారానికి నిధులు ఇవ్వాలి. 2019లో తన స్వగ్రామం కొణిదెలకు వచ్చినప్పుడు గ్రామాన్ని దత్తత తీసుకుంటానని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాల ద్వారా గ్రామాభివృద్ధికి కృషి చేయాలి.

- గిత్తా జయసూర్య, నందికొట్కూరు ఎమ్మెల్యే

● ఉపాధి పనుల వల్ల రైతులకు కూలీలు కరువయ్యారు

ఉపాధి హామీ పథకం వల్ల రైతులకు కూలీలు కరువయ్యారు. రైతుల పొలంలో పనులు చేసేం దుకు ఉపాధి హామీ కూలీలను కేటాయించాలి. సగం కూలీ రైతులు, మరో సగం కూలీ డబ్బులు ఉపాధి హామీ పథకం ద్వారా చెల్లించేలా చూడాలి. **- బైరెడ్డి శబరి, నంద్యాల ఎంపీ**

● వెల్లువెత్తిన వినతులు:

డిప్యూటీ సీఎం పవన్‌కు పలువురు వినతులు ఇచ్చారు. ఎంపీడీవో అసోసియేషన్, పంచాయతీ సెక్రటరీ అసోసియేషన్, గ్రామ సచివాలయాల అసోసియేషన్ నాయకులు వినతి పత్రాలు ఇచ్చారు. వాల్మీకి/బోయను ఎస్టీలు చేర్చాలని ఆ సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు.



రైతును ఆసుపత్రికి తరలిస్తున్న కుటుంబసభ్యులు

పిడుగుపాటుతో రైతుకు అస్వస్థత

గోనెగండ్ల, మార్చి 22(ఆంధ్రజ్యోతి): గోనెగండ్లలో శనివారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన అకాలవర్షం కొంతసమయం కురిసింది. గోనెగండ్ల గ్రామ శివార్లలో పొలం పనులు చేసుకుంటున్న రైతు పిడుగుపాటుకు గురై తీవ్ర అస్వస్థతకు లోనయ్యాడు. వివరాలివీ.. గోనెగండ్ల కు చెందిన అంగడి మాబు సాహెబ్ అనే రైతు గ్రామ శివారులోని పొలంలో సజ్జ పంటను సాగు చేశాడు. సాయంత్రం పూట సజ్జ పంటకు గువ్వల పోటు కారణంగా కాపల కాస్తుండగా అనుకోకుండా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కొద్ది సేపు కురిసింది. దీంతో రైతు మాబుసాహెబ్ ఇంటికి వెళ్లేందకు సిద్ధమయ్యాడు. అయితే అదే సమయంలో ప్రమాదవశాత్తు పిడుగు పాటుకు గురయ్యాడు. దీంతో స్పృహ కోల్పోయి తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు కుడిచేతి వైపు తీవ్రగాయాలయ్యాం ఐ. గాయాల పాలైన మబుసాహెబ్ పొలంలో స్పృహ లేక పడిపోయాడు. దారిలో వెళ్తున్న కొంతమంది రైతులు గమనించి మాబుసాహెబ్‌ను ఆటోలో గోనెగండ్ల ఆసుపత్రికి తీసకువచ్చారు. అయితే మెరుగైన వైద్యసేవల కోసం ఆటోలో ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

వ్యక్తి దారుణ హత్య



పరిశీలిస్తున్న ఏఎస్పీ జావళి, ఇన్‌సెట్‌లో సుధాకర్‌రెడ్డి (ఫైల్)

బండిఆత్మకూరు, మార్చి 22(ఆంధ్రజ్యోతి): మండలంలోని జి.లింగాపురం గ్రామానికి చెందిన నంద్యాల సుధాకర్‌రెడ్డిని (53) శనివారం ఉదయం దారుణ హత్యకు గురయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాలివీ.. సుధాకర్‌రెడ్డి, భార్య విమలమ్మ పొలానికి వెళ్లి బైకుపై తిరిగి ఇంటికి వస్తుండగా జీసీ పాలెం బొగ్గు కాలువ అలుగు వంక సమీపంలో రామస్వామి, అతడి కుమారులు తిరుపాల్, శివ మాటు కాసి వేట కొడవళ్ళతో నరికి చంపారు. పదేళ్లుగా వీరి మధ్య ఆరు సెంట్ల ఇంటి స్థలానికి సంబంధించి వివాదం నడుస్తోంది. కేసులు సైతం నడిచాయి. సుధాకర్‌రెడ్డి కోర్టు ద్వారా స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఇటీవల రామస్వామి కలెక్టర్‌కు కూడా ఫిర్యాదు చేశారు. దీంతో మళ్లీ సర్వేయర్లతో కొలతలు వేయించి సదరు స్థలానికి హద్దులు ఏర్పరచి సుధాకర్‌రెడ్డికి స్వాధీనం చేశారు. ఇదంతా మింగుడు పడని రామస్వామి కుటుంబ సభ్యులు పథకం ప్రకారం హత్య చేశాడు. పక్క పొలాల్లో ఉన్న శ్రీనివాసరెడ్డి, మహేశ్వరరెడ్డి అడ్డుకోబోగా వారిని కూడా చంపుతామని బెదిరించారు. సుధాకర్‌రెడ్డిని నరికి చంపి, కత్తులు పక్కనే కాలువలో పడేసి పారిపోయారు. సధాకర్‌రెడ్డి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టామని ఎస్ఐ తెలిపారు. ఘటనా స్థలాన్ని ఏఎస్పీ జావళి, రూరల్ సీఐ శ్రీనివసరెడ్డి పరిశీలించారు.

పిల్లలతో సహా తల్లి అదృశ్యం

కర్నూలు క్రైం, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): నగరంలోని త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రమ్యలత అనే మహిళ తన ఇద్దరు పిల్లలతో సహా అదృశ్యమైంది. సీఐ శేషయ్య తెలిపిన మేరకు.. రమ్యలత ఈ నెల 18న భర్త వీరేష్‌తో గొడవ పడి పిల్లలు మానహిత్విక, భానురత్నాకర్‌తో కలిసి ఇంటి నుంచి వెళ్లిపోయింది. ఆచూకీ లభించకపోవడంతో భర్త వీరేష్ మూడో పట్టణ పోలీసులను ఆశ్రయించాడు. భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

వేరుశనగ వ్యాపారికి నోటీసు

ఆదోని అగ్రికల్చర్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): మార్కెట్ యార్డ్‌లో విక్రయానికి రైతులు తెచ్చిన వేరుశనగ దిగుబడికి టెండర్ పూర్తయ్యాక కూలీల చేత గ్రేడింగ్ చేయించిన భాగ్యలక్ష్మి ఆయిల్ ట్రేడింగ్ కంపెనీకి చెందిన వేరుశనగ వ్యాపారికి నోటీసు జారీ చేసినట్లు సహాయ కార్యదర్శి శాంత కుమార్ శనివారం తెలిపారు. హొళగుంద మండలం నమ్మతగేరి రైతు పంపన్న 98 బస్తాల వేరుశనగను ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లోని కమిషన్ ఏజెంట్ మల్లికార్జున స్వామి దుకాణానికి విక్రయం కోసం తీసుకొచ్చారన్నారు. గ్రేడింగ్ చేసి టెండర్ వేసుకున్నాక మరోసారి 20 మంది కూలీల చేత గ్రేడింగ్ చేసినట్లు రైతు ఫిర్యాదు చేశారన్నారు. నిబంధనలను విరుద్ధంగా గ్రేడింగ్ చేసిన వ్యాపారిపై చర్యలు తీసుకునేందుకు నోటీసు జారీ చేశామని తెలిపారు. అవసరమైతే లైసెన్స్ కూడా రద్దు చేస్తామని అన్నారు.

కష్టపడితేనే లక్ష్యాన్ని చేరుకుంటారు



మాట్లాడుతున్న జస్టిస్ బీఎస్ భానుమతి

(5వ పేజీ తరువాయి)

జిల్లా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం జస్టిస్ కె.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తనకు కర్నూలు జిల్లాపై సంపూర్ణ అవగాహన ఉందన్నారు. కక్షిదారులకు న్యాయవాదులు అందుబాటులో ఉంటేనే తగిన న్యాయం దక్కుతుందన్నారు. జస్టిస్ ఎన్.హరినాథ్ మాట్లాడుతూ సుప్రీం కోర్టులో మంచి తీర్పులు రావాలంటే కింది స్థాయి న్యాయవాదులు తమ కోర్టుల్లో కష్టపడి పని చేయాలని తెలిపారు. న్యాయవాదులు ఒక ప్రాంతానికే పరిమితం కాకుండా పలు కోర్టుల్లో కక్షిదారులకు న్యాయ సహాయాన్ని అందిస్తే వృత్తిలో రాణించడానికి వీలుంటుందన్నారు. మరో న్యాయమూర్తి జస్టిస్ ఏ.హరిహరనాథశర్మ మాట్లాడుతూ జూనియర్ న్యాయవాదులు తాత్కాలిక ఆదాయానికి ఆశ పడకుండా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవాలని కోరారు. న్యాయవాదులు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతను అందిపుచ్చుకుని వృత్తిలో నైపుణ్యాన్ని సంపాదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా ప్రధాన న్యాయాధికారి జి.కబర్ధి, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు పాలూరి రవిగువేరా, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు బి.కృష్ణమూర్తి, బీఎస్ రవికాంత్ ప్రసాద్, జిల్లాలోని పలు న్యాయాధికారులు, న్యాయవాదులు పాల్గొన్నారు. -

ఫరూక్‌ను పరామర్శించిన సీఎం చంద్రబాబు



ఫరూక్‌తో సీఎం చంద్రబాబు, మంత్రి బీసీ

నంద్యాల మున్సిపాలిటి, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): సతీ వియో గంతో ఉన్న రాష్ట్ర న్యాయ, మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్‌ను సీఎం నారా చంద్రబాబు నాయుడు పరామర్శించారు. హైదరాబాద్‌లోని ఫరూక్ స్వగృహానికి శనివారం వెళ్లిన సీఎం తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయనతో పాటు రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, ఎంపీ బైరెడ్డి శబరి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, కర్నూలు టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, ఎమ్మెల్యేలు భూమా అఖిలప్రియ, కేఈ శ్యాంబాబు, బొగ్గుల దస్తగిరి, జయసూర్య, మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర తదితరులు పరామర్శించారు.

బైక్, టిప్పర్ ఢీ.. వ్యక్తి మృతి

బేతంచెర్ల, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో బైక్‌ను టిప్పర్ ఢీకొనడంతో సుధాకర్ (44) అనే వ్యక్తి శనివారం మృతి చెందాడు. వివరాల మేరకు.. కర్నూలు జిల్లా గూడూరు మండలం నాగులాపురం గ్రామానికి చెందిన సుధాకర్, శివ ఇద్దరూ బైక్‌పై మద్దిలేటి స్వామి దర్శనానికి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో రంగాపురం బస్టాండు సమీపంలో బైక్ అదుపు తప్పి ఇద్దరూ కిందపడ్డారు. అంతలో వెనకాల వస్తున్న టిప్పర్ సుధాకర్‌పై వెళ్లడంతో మృతి చెందాడు. శివకు స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మరో ప్రమాదంలో వృద్ధుడు...

కర్నూలు క్రైం, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): నగరంలోని చెక్‌పోస్టు సమీపంలో శనివారం రాత్రి ప్రైవేటు బస్సు ఢీ కొట్టి వృద్ధుడు మృతిచెందాడు. వివరాల మేరకు. గోపాల్‌నగర్‌కు చెందిన మద్దిలేటి (60) కూలి పని చేస్తూండేవాడు. నడుచుకుంటూ వెళ్తుండగా కర్నూలు నుంచి చెన్నై వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఢీ కొట్టి ఆయనపై ఎక్కడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. ట్రాఫిక్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతంతో యువకుడు..

హాలహర్వి, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గూళ్యం గ్రామంలో గోవర్ధన్ (24) అనే యువకుడు విద్యుదాఘాతంతో మృతి చెందాడు. వివరాలివీ.. శనివారం అదే గ్రామంలో పెళ్లిలో షామియానను తొలగిస్తుండగా పైన ఉన్న విద్యుత్ తీగలు తగిలి కుప్పకూలి పోయాడు. బళ్లారి ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. గోవర్ధన్‌కు ఒక కుమారుడు ఉన్నట్లు స్థానికులు వెల్లడించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చంద్ర తెలిపారు.

కర్నూలు

కర్నూలు ● కోడుమూరు ● పాణ్యం

పిల్లలకు రక్షణగా పోక్సో



మాట్లాడుతున్న డీసీపీవో శారద

కర్నూలు హాస్పిటల్, మార్చి 22(ఆంధ్రజ్యోతి): బాలబాలికలకు రక్షణగా పోక్సో యాక్టు పని చేస్తుందని డీసీపీవో శారద అన్నారు. నగరంలోని పెద్దపాడులో వైజే, పోక్సో చట్టాలపై బాలపరిరక్షణ కమిటీ అవగాహన సదస్సు నిర్వహించింది. ఈ సందర్భంగా డీసీపీవో మాట్లాడుతూ బాలబాలికలపై జరుగుతున్న లైంగిక వేధింపులు లేకుండా చేసేందుకు 2012లో కేంద్ర ప్రభుత్వం పోక్సో యాక్టు తెచ్చిందని గుర్తు చేశారు. బాలబాలికలపై ఎక్కడైన లైంగిక నేరాలకు పాల్పడితే పిర్యాదులు చేయడానికి నేరుగా పోలీస్ స్టేషన్ వెళ్లకుండా ఆన్‌లైన్ ద్వారా ఈ-బాక్స్ ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలోల లీగల్ కం ప్రొఫెషనల్ ఆఫీసర్ శ్రీలక్ష్మి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జమీలాబేగం, చోటియా బేగం, ప్రొటెక్షన్ ఆఫీసర్ పద్మ, సిబ్బంది నరసింహులు, శ్వేత, కీర్తి, రంగమ్మ పాల్గొన్నారు.

పన్ను చెల్లింపునకు అదనపు కేంద్రాలు: కమిషనర్

కర్నూలు న్యూసిటీ, మార్చి 22(ఆంధ్రజ్యోతి): నగర పాలక పరిధిలో పన్ను చెల్లింపునకు అదనపు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కమిషనర్ రవీంద్రబాబు తెలిపారు. శనివారం కార్యాలయంలో ఆయన మాట్లాడు తూ ప్రస్తుతం కార్యాలయంలో ఆవరణలో మూడు కేంద్రాలు ఉన్నాయని, మరో మూడు కేంద్రాలను వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేశామన్నారు. కల్లూరు వార్డు కార్యాలయం, సి.క్యాంపు సెంటర్‌లోని 62వ సచివాలయం, బాలాజీ నగర్‌లోని 104వ సచివాలయలో పన్ను వసూలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. మూడు కేంద్రాలకు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లను పర్యవేక్షకులుగా నియమించామన్నారు.

వాల్మీకుల ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధరించండి

కర్నూలు కలెక్టరేట్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): వాల్మీకుల ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధరించాలని ఆ సంఘం డిమాండ్ చేశారు. సార్వత్రిక ఎన్నికల హామీల్లో భాగంగా వాల్మీకుల ఎస్టీ రిజర్వేషన్ హామీని నెరవేర్చాలని కోరుతూ శనివారం రాష్ట్ర జిల్లా అధ్యక్షుడు తలారీ కృష్ణనాయుడు, రామాంజనేయులు, మహిళా విభాగం అధ్యక్షులు వీరమ్మ, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం స్పందిస్తూ సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి క్యాబినెట్‌లో చర్చిస్తానని హామీ ఇచ్చారు.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లుగా మార్చాలి

కర్నూలు కలెక్టరేట్, మార్చి 22(ఆంధ్రజ్యోతి): పంచాయతీ కార్యదర్శులను ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లుగా పేరు మార్చాలని ఏపీ గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర కోశాధికారి డి.శేషన్న, ఉపాధ్యక్షులు చెన్నయ్య, కర్నూలు జిల్లా అధ్యక్షులు గురుస్వామి శనివారం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, టీటీడీ బోర్డు సభ్యుడు మల్లెల రాజశేఖర్‌లను కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రస్తుత జనాభా దామాషా ప్రకారం పంచాయతీలను అప్‌గ్రేడ్ చేయాలని కోరారు.

ఒత్తిడిని తగ్గించుకోవాలి

కర్నూలు ఎడ్యుకేషన్, మార్చి 22(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ ఒత్తిడిని తగ్గంచుకుంటేనే ఆరోగ్యంగా ఉంటారని సైకాలజిస్టు స్వరూపరాణి తెలి పారు. శనివారం స్థానిక ఫైపర్ ఫార్మసీ కళాశాలలో ఒత్తిడిపై విద్యార్థు లకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సైకాలజిస్టు స్వరూపారాణి మాట్లాడుతూ పరీక్షల సమయంలో విద్యార్థులు ఏవిధంగా ఒత్తిడిని తగ్గించుకోవాలనే అంశాన్ని విద్యార్థులకు వివరించారు. కార్యక్ర మంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.మహాలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ కాసర్ల సురేష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'ఉద్యోగులకు ఐఆర్, డీఏలను ప్రకటించాలి'

కర్నూలు హాస్పిటల్, మార్చి 22(ఆంధ్రజ్యోతి): ఉద్యోగులకు ఐఆర్, డీఏను వెంటనే ప్రకటించాలని శ్రీకృష్ణదేవరాయల ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు కోలా సత్యనారాయణరావు, ప్రధాన కార్యదర్శి రమేష్ బాబు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు డి.మంజులదేవిలు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు వినతి పత్రం సమర్పించారు. శనివారం పూడిచెర్లలో ఫారంపాండ్ భూమి పూజకు వచ్చిన డిప్యూటీ సీఎంను నాయకులు కలిశారు. పీఆర్‌సీఎస్ సంబంధించి కమిటీ వెంటనే ప్రకటించాలని, అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పని చేస్తున్న కాంట్రాక్టు స్టాఫ్ నర్సులను రెగ్యులర్ చేయాలని కోరారు. జీవో.నెం.143ను వెంటనే రద్దు చేయాలని కోరారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

కల్లూరు, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): కల్లూరు మండల సర్వసభ్య సమా వేశం ఆదివారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జి.నాగశేషాచలరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు ఎంపీపీ బి.శారద అధ్యక్షతన చేపట్టనున్న సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచులు, కో- ఆప్టెడ్ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు మండల అధికారులు తప్పకుండా హాజరు కావాలన్నారు.



డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు పూల మొక్కను అందజేస్తున్న డీఐజీ కోయ ప్రవీణ్, కలెక్టర్ రంజిత్ బాషా, ఎస్పీ విక్రాంత్ పాటిల్, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత

డిప్యూటీ సీఎంకు ఘన స్వాగతం

ఓర్వకల్లు/కర్నూలు(క్రైం), మార్చి 22(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్‌కు ఓర్వకల్లు ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం లభించింది. శనివారం ఓర్వకల్లు మండలంలోని పూడిచెర్ల గ్రామంలో ఫాం పాండ్స్ నిర్మాణ పనులను ప్రారంభించేందుకు విచ్చేసిన



విమానాశ్రయం వద్ద జనసేన నాయకులతో మాట్లాడుతున్న పవన్ కళ్యాణ్

డిప్యూటీ సీఎంకు ఓర్వకల్లు ఎయిర్ పోర్టులో నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్, కలెక్టర్ రంజిత్ బాషా, ఎస్పీ విక్రాంత్ పాటిల్, పాణ్యం, డోన్, కోడుమూరు, నందికొట్కూరు ఎమ్మెల్యేలు గౌరు చరితారెడ్డి, కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి, బొగ్గుల దస్తగిరి, గిత్తా జయసూర్య, ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, టీటీడీ బోర్డు సభ్యుడు మల్లెల రాజశేఖర్, నందికొట్కూరు టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి, ఆయన తనయుడు గౌరు జనార్దన్ రెడ్డి, డీఎఫ్‌వో శ్యామల, ఎయిర్‌పోర్టు డైరెక్టర్ విద్యాసాగర్‌లు ఘన స్వాగతం పలికారు. విమానాశ్ర యానికి ఉదయం 10.10 గంటలకు చేరుకుని అక్కడి నుంచి ప్రత్యేక వాహనంలో పూడిచెర్ల బహిరంగ సభకు బయలుదేరారు. అయితే.. రహదారి వన్‌వే ఏర్పాటు చేసి వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు. పూడిచెర్లలో ఫాం పాండ్స్ నిర్మాణ పనులను ప్రారంభించి బహిరంగ సభలో పాల్గొని అనంతరం సభను ముగించుకుని ఓర్వకల్లు ఎయిర్‌పోర్టుకు మధ్యాహ్నం 12.56 గంటలకు పవన్‌కళ్యాణ్ బయ లుదేరి వెళ్లారు. ఆయనకు కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యేలు వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పెరుగు పురుషోత్తంరెడ్డి, విశ్వేశ్వరరెడ్డి, పార్వతమ్మ, గోవిందరెడ్డి, మోహన్‌రెడ్డి, పాలోకలను సుధాకర్‌రెడ్డి, బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి, నాగేశ్వరరెడ్డి, మహబూబ్‌బాషా పాల్గొన్నారు.



డిప్యూటీ సీఎం పవన్‌తో గౌరు వెంకటరెడ్డి, మల్లెల రాజశేఖర్



డిప్యూటీ సీఎంతో జనసేన నాయకుడు చింతా సురేష్‌బాబు

గోరంట్లలో జాతర సందడి



జాతరలో ఆట వస్తువులు కొనుగోలు చేస్తున్న జనాలు



జాతరలో వెలసిన మిఠాయి, గాజుల దుకాణాలు

- నోరూరించే స్వీట్లు, చీకులు
- విక్రయానికి ఎద్దులు, వ్యవసాయ పరికరాలు
- ఆకట్టుకుంటున్న మహిళల వస్తువులు

కోడుమూరు రూరల్, మార్చి 22(ఆంధ్రజ్యోతి): కోడుమూరు మండలం గోరంట్ల గ్రామంలో జాతరలో సందడి నెలకొంది. లక్ష్మీమాధవుడి బహ్మోత్సవాల సందర్భంగా గోరంట్లకు భక్తులు భారీగా తరలివచ్చారు. స్థానిక హంద్రీనదిలో భక్తులు టెంట్లు ఏర్పాటు చేసుకుంటారు. సమీప గ్రామాల నుంచి రైతులు ఎద్దులబండ్లపై ఇంటిల్లిపాదితో వచ్చి విడిది చేస్తారు. గోరంట్ల జాతర వ్యవసాయ సామగ్రి, ఎద్దుల కొనుగోళ్లకు ప్రత్యేకం. స్థానిక హంద్రీనది మార్గంలో నోరూరించే స్వీట్లు, చీకుల దుకాణాలు వెలిశాయి. దీంతో ఆయా దుకాణాలు రద్దీగా మారాయి. బ్రేక్ డ్యాన్స్, జైంట్ వీల్, రాట్నాలపై చిన్నాపెద్దా తేడాల్లేకుండా సందడి చేస్తున్నారు. చిన్నపిల్లలు తమకిష్టమైన ఆట వస్తువులను తల్లిదండ్రులతో కొనుగోలు చేయిస్తున్నారు. మహిళలకు ప్రత్యేకంగా గాజులు, వంటసామగ్రి దుకాణాలు ఉన్నాయి. ఇక జాతరకు విచ్చేసిన సందర్శకులు వేసవి తాపం నుంచి ఉపశమనం కోసం హంద్రీనదిలో ఈత కొట్టడం, పుచ్చకాయలు తింటున్నారు. అలాగే రైతులు వ్యవసాయ సామగ్రి, ఎద్దుల క్రయవిక్రయాలలో బిజీగా గడుపుతున్నారు. గోరంట్లలో రథోత్సవం నుంచి మరో పదిరోజుల వరకు సందర్శకుల సందడి ఉంటుంది.



హంద్రీలో స్నానాలు చేస్తున్న ప్రజలు

ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదంపై హర్షం

కర్నూలు రూరల్ 22(ఆంధ్రజ్యోతి): ఏపీ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించడం హర్షనీయమని టీడీపీ నాయకుడు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మాజీ నాయకుడె పేరపోగు లక్ష్మన్న అన్నారు. కర్నూలు మండలం బి.తాండ్రపాడు గ్రామంలో శనివారం ఎమ్మార్పీస్ ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పేరపోగు లక్ష్మన్న హాజరై సీఎం చంద్రబాబు, మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి, కేక్‌కట్ చేసి స్వీట్లు పంచారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న నారా చంద్రబాబు నాయుడు మాదిగలకు ఎస్సీ వర్గీకరణను తప్పకుండా చేస్తానని నాడు హామినిచ్చి రాష్ట్ర విభజన తర్వాత కూడ ఇచ్చిన మాటకు కట్టుబడి నిలబెట్టుకున్నా రన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నాగరాజు మాదిగ, చందు, డీలర్ విజయ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న విశ్వమోహన్ రెడ్డి

కర్నూలు ఎడ్యుకేషన్, మార్చి 22(ఆంధ్రజ్యోతి): నగరంలోని కేవీ సుబ్బారెడ్డి కళాశాలలో రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ కేవీ సుబ్బారెడ్డి, రెడ్‌క్రాస్ సంస్థ ప్రతినిధులు డాక్టర్ గోవిందరెడ్డి, ఎంబీఏ కళాశాల చైర్మన్ విశ్వమోహన్ రెడ్డి, కరస్పాం డెంట్ విజయలక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు భగత్‌సింగ్, కార్ల్ మార్క్స్ వర్ధంతి సభ

కర్నూలు కల్చరల్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): భారత స్వాతంత్ర్య సమరయోధుడు, విప్లవకారుల్లో అగ్రగామి అయిన భగత్ సింగ్, కమ్యూనిస్టు సిద్ధాంత కర్త కార్ల్ మార్క్స్‌ల వర్ధంతి సభను ఆదివారం సాయంత్రం 6.30 గంటలకు ఏర్పాటు చేసినట్లు ప్రజాభ్యుదయ సంస్థ (పీఓపీ) నాయకుడు శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని ధర్మపేటలోగల పీఓపీ కార్యాలయంలో ఈ సభ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ప్యారిస్ కమ్యూన్ వార్షికోత్సవం కూడా ఈ సందర్భంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. 1871 మార్చిలో ప్యారిస్‌లో సోషలిస్టు ప్రభుత్వాన్ని స్థాపించడానికి కార్మికులు గొప్ప పోరాటం చేశారని, ఈ ప్రభుత్వం మూడు నెలలు కొనసాగినప్పటికీ, కార్మిక వర్గ పోరాట చరిత్రలో ఇది చిరస్మరణీయ సంఘటన అని గుర్తు చేశారు.

● **నంద్యాలలో:** భగత్‌సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా ఆదివారం సాయంత్రం 5 గంటలకు నంద్యాల జిల్లా కేంద్రంలో సాయిబాబానగర్‌లోగల భగత్ సింగ్ జాతీయ జన చైతన్య విజ్ఞాన కేంద్రం (గ్రంథాలయం)లో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ప్రముఖ కథా రచయిత డాక్టర్ ఎం. హరికిషన్ తెలిపారు. విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సభకు ప్రముఖ న్యాయవాది, శ్రమదానం బ్రిడ్జి నిర్మాణ రథసారధి, నంద్యాల రోడ్ల విస్తరణ పోరాట నాయకుడు బి. శంకరయ్య అధ్యక్షత వహిస్తారని తెలిపారు. సాహితీవేత్తలు కెంగార మోహన్, డాక్టర్ క్రాంతి చైతన్య, డాక్టర్ టి. నాగరాజు, అరసం నంద్యాల జిల్లా అధ్యక్షుడు ఎస్ ముర్తుజా పాల్గొంటారని తెలిపారు.

ముగిసిన అంగన్‌వాడీ శిక్షణా తరగతులు



మాట్లాడుతున్న సీడీపీవో వరలక్ష్మీదేవమ్మ

కోడుమూరు, మార్చి 22(ఆంధ్రజ్యోతి): స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో అంగన్‌వాడీలకు మూడు రోజులపాటు నిర్వహించిన శిక్షణా తరగతులు శనివారంతో ముగిశాయి. ఈ శిక్షణలో నవచేతన కార్యక్రమంపై అంగన్‌వాడీలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీడీపీవో వరలక్ష్మీదేవమ్మ మాట్లాడారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సుజాత, పద్మావతి, రాజమ్మ పాల్గొన్నారు.

గూడూరు: గూడూరులోని ఎంపీడీఓ కార్యాలయంలో అంగన్‌వాడీలకు మూడు రోజులపాటు నిర్వహించిన శిక్షణా తరగతులు శనివారంతో ముగిశాయి. కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో వరలక్ష్మీ దేవమ్మ, సూపర్‌వైజర్ జరీనా బాను, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

గూడూరు మార్చి 22(ఆంధ్రజ్యోతి): గూడూరు ఎస్సీ కాలనీలో తాగునీటి, మరుగుదొడ్ల సమస్యలను పరిష్కరించాలని సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి జె మోహన్ కోరారు. శనివారం గూడూరులో రెండో రోజు సీపీఎం ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు. సీపీఎం బృందం కాలనీలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాజశేఖర్, దానమన్న, నాగేష్ పాల్గొన్నారు.

ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలి

ఓర్వకల్లు, మార్చి 22(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా నోడల్ అధికారి డాక్టర్ రఘు సూచించారు. శనివారం హుశేనాపురం పీహెచ్‌సీ పరిధిలోని తిప్పాయపల్లె పంచాయతీ కార్యాలయంలో జరుగుతున్న సంచార చికిత్స కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. డాక్టర్ కృష్ణబాయి, సామాజిక ఆరోగ్య కార్యకర్త సుమలత, యశోధ, ప్రొజెక్షనిస్టు ఖలీల్ పాల్గొన్నారు.

పెన్షనర్స్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవం

కర్నూలు న్యూసిటీ, మార్చి 22(ఆంధ్రజ్యోతి): ఆల్ ఇండియా బీఎస్ఎన్ఎల్ డాట్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం అసోసియేషన్ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు యాకోబు అధ్యక్షతన కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.

నరసింహారెడ్డి చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి

కర్నూలు న్యూసిటీ, మార్చి 22(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య సమర యోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని ఏపీ రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బిర్రు ప్రతాప్‌రెడ్డి, కార్యదర్శి టి.ప్రతాప్‌రెడ్డి కోరారు. శనివారం ఓర్వకల్లుకు వచ్చిన ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు వినతిపత్రం అందజేశారు.

ప్రభుత్వానికి అండగా ఉంటాం

కర్నూలు అర్బన్, మార్చి 22(ఆంధ్రజ్యోతి): బేడ బుడగ జంగాలంతా రాష్ట్ర ప్రభుత్వానికి అండగా ఉంటామని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తూర్పాటి మనోహర్ అన్నారు. శనివారం పూడిచెర్లకు వచ్చిన ఉప ముఖ్యమంత్రి పవణ్‌కళ్యాణ్‌కు వారు కలిసి శాలువతో సత్కరించారు.

ట్రెజరీ ఉద్యోగుల కోటా భర్తీ చేయాలి



ఏపీ ట్రెజరీ, అకౌంట్స్ డైరెక్టర్‌కి పుష్పగుచ్ఛం ఇస్తున్న ఎన్జీవోస్ నాయకులు

కర్నూలు కలెక్టరేట్, మార్చి 22(ఆంధ్రజ్యోతి): ట్రెజరీ ఉద్యోగుల కోటా భర్తీ చేయాలని ఏపీఎన్జీవోస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వీసీహెచ్ వెంగల్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ నాయకులు ఏపీ ట్రెజరీ, అకౌంట్స్ డైరెక్టర్ మోహన్‌రావుని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఖజానాధికారి రామచంద్రరావు, ఎస్‌టీవో సునీల్, ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ జిల్లా ఇన్‌చార్జి కార్యదర్శి కేసీహెచ్ కృష్ణుడు, కర్నూలు నగర శాఖ అధ్యక్ష, కార్యదర్శులు ఎంసీ కాశన్న, ఎం.రామకృష్ణ, వ్యవసాయ శాఖ ఉద్యోగుల జిల్లా సంఘం అధ్యక్షులు రవిప్రకాష్, ప్రభుత్వ నర్సెస్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బంగారి, ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ జనార్దన్ రెడ్డి, ట్రెజరీ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఘనంగా శాలివాహన చక్రవర్తి జయంతి



మాట్లాడుతున్న జి. పుల్లయ్య

కర్నూలు ఎడ్యుకేషన్, మార్చి 22(ఆంధ్రజ్యోతి): బి. క్యాంపులోని బీసీ భవన్‌లో శనివారం కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శాలివాహన జయంతిని నిర్వహించారు. ముందుగా శాలివాహన చక్రవర్తి చిత్రపటానికి రవీంద్ర విద్యాసంస్థల వ్యవస్థాపక అధ్యక్షుడు జి.పుల్లయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కె.సోమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బజారప్ప, జిల్లా కోశాధికారి కేసీ నాగన్న, మహిళా సంఘం నాయకులు లక్ష్మీదేవి, రాజేశ్వరి, లలితమ్మ, కే.రామచంద్ర, రామ్మూర్తి, కుమ్మర సంఘం నాయకులు పాల్గొన్నారు.

ముగిసిన వికసిత్ భారత్ పోటీలు

కర్నూలు స్పోర్ట్స్, మార్చి 22(ఆంధ్రజ్యోతి): స్థానిక సెయింట్ జోసెఫ్ డిగ్రీ కాలేజీలో జిల్లా స్థాయి యూత్ పార్లమెంటరీ ఎంపిక పోటీలు శనివారంతో ముగిసినట్లు పిన్సిపాల్ కె.శాంత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2047నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా ప్రపంచంలో అగ్రగామి దేశంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో ముందు వరుసలో ఉంచాలనే లక్ష్యంగా ప్రధానమంత్రి వికసిత్ భారత్‌ను ప్రారంభించారన్నారు. కళాశాల డీన్ వై.శౌరీలు రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సీవీ సత్యనారాయణ, ప్రిన్సిపాల్ బాను ప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కల్లూరు, మార్చి 22(ఆంధ్రజ్యోతి): అభివృద్ధి పనుల్లో భాగంగా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ పరిధిలో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని కర్నూలు టౌన్ ఈఈ టి.శేషాద్రి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సర్వజన ప్రభుత్వ హస్పిటల్, కంటి ఆసుపత్రి, క్యాన్సర్ ఆసుపత్రి, మహిళా ప్రాంగణం ప్రాంతాల్లో కరెంట్ కోత ఉంటుదన్నారు.

డాక్టర్ రామకృష్ణారెడ్డికి నివాళి

కర్నూలు హాస్పిటల్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): ఇటీవల మరణించిన మాజీ ప్రిన్సిపాల్ కార్డియాలజీ హెచ్‌వోడీ డాక్టర్ టి.రామకృష్ణారెడ్డి సంతా ప సభ శనివారం కర్నూలు జీజీహెచ్ ఓల్డ్ సీఎల్‌జీలో జరిగింది. ఈసంద ర్భంగా కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.చిట్టినరసమ్మ మాట్లాడుతూ డాక్టర్ రామకృష్ణారెడ్డి చొరవతోనే కర్నూలు జీజీహెచ్ కార్డియాలజీ విభాగానికి అత్యాధునిక సేవలు లభించాయన్నారు. రిటైర్డు ప్రిన్సిపాల్ డాక్టర్ పి.చంద్రశేఖర్ మాట్లాడుతూ రామకృష్ణారెడ్డి సేవలు ఎప్పటికీ మరువ లేమన్నారు. రామకృష్ణారెడ్డి కుమారుడు ఆర్థోసర్జన్ డాక్టర్ టి.విజయ కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సాయి సుధీర్, డిప్యూటీ సూపరింటెండెంట్ డి.శ్రీరాములు, పాల్గొన్నారు.

ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌పై అవగాహన

కర్నూలు హాస్పిటల్, మార్చి 22(ఆంధ్రజ్యోతి): కర్నూలు మెడికల్ కాలేజీలోని కమ్యూనిటీ మెడిసిన్ విభాగంలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ కె. చిట్టినరసమ్మ మాట్లాడుతూ వైద్యరంగంలో ఇమేజింగ్ టెక్నాలజీ, డెటా అనలైజేషన్ విభాగాల్లో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ పాత్ర మంచి ఫలితాలను ఇస్తుందన్నారు. అనంతరం ప్రజారోగ్య రీసెర్చ్‌లో కృతిమ మేధస్సు పాత్ర అనే అంశంపై ఇంటర్నీస్, పీజీ విద్యార్థులచే సెమినార్ నిర్వహించారు. డాక్టర్ పి.సుధాకుమారి, ప్రొఫెసర్ సింథియా శుభప్రద, అసోసియేట్ ప్రొఫెసర్ అరుణ పాల్గొన్నారు.

జడ్పీకి లిఫ్టు సౌకర్యం కల్పించాలి

కర్నూలు న్యూసిటీ, మార్చి 22(ఆంధ్రజ్యోతి): జడ్పీ పరిపాలన భవనానికి లిఫ్టు సౌకర్యం కల్పించాలని జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పంచాయతీరాజ్ అండ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్ కుమార్‌ను కోరారు. శనివారం ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాన్ పర్యటన సందర్భంగా ఓర్వకల్లుకు వచ్చిన ప్రిన్సిపాల్ సెక్రటరీ, పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ కృష్ణతేజను కలిసి వినతిపత్రం అందజేశారు.

ఆలయ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే


పూజలు చేస్తున్న విరుపాక్షి

ఆలూరు, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కోట వీధి దేవమ్మ ఆలయం అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే విరుపాక్షి తెలిపారు. శనివారం ప్రత్యేక పూజలు చేశారు. మాజీ ఎంపీటీసీ భాస్కర్, మండల కన్వీనర్ మల్లికార్జున, రోకప్ప, గిరి ఆకుల గుండయ్య, అరికెర వీరేష్, రామలింగ పాల్గొన్నారు.

ప్రమాణం చేయడానికి సిద్ధమా?

• వైసీపీ నాయకులకు చైర్‌పర్సన్ సవాల్

ఆదోని టౌన్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): తనను పదవి నుంచి దించడానికి ఓ మహిళా కౌన్సిలర్ భర్త నుంచి రూ.కోటి తీసుకున్నారని, ఈ విషయంలో ఉరుకుంద ఆలయంలో తాను ప్రమాణం చేయడానికి సిద్ధమని, వైసీపీ నాయకులు చంద్రకాంత్ రెడ్డి, వీసీ నరసింహులు, కౌన్సిలర్ సందీప్ రెడ్డి సిద్ధమా అని మున్సిపల్ చైర్‌పర్సన్ శాంత సవాల్ విసిరారు. శనివారం దీక్షా శిబిరం వద్ద విలేఖరులతో మాట్లాడుతూ, కౌన్సిల్ చైర్‌పర్సన్‌గా ఎంపిక చేసేందుకు ఓ మహిళా కౌన్సిలర్ భర్త నాగరాజ్ నుంచి స్థానిక పార్టీ నాయకుడు రు.కోటి తీసుకొని, కౌన్సిలర్లకు రూ.యాభై వేల ప్రకారం ఇచ్చినట్లు తానుచేసిన ఆరోపణలకుకట్టుబడి ఉన్నానన్నారు. పార్టీ అధినేత నుండి వచ్చిన సూచన మేరకే తనకు పదవి ఇచ్చారని తెలిఆపరు. సమావేశాలు జరుగకుండా మూడు నెలల పాటు వైసీపీ సభ్యులు అడ్డుకున్నారని అన్నారు. అవినీతికి పాల్పడని తాను చైర్‌పర్సన్‌గా ఉంటే తమ ఆటలు సాగవనే పదవి నుంచి దించేందుకు కుట్ర జరుగుతున్నట్లు శాంత ఆరోపించారు.



మాట్లాడుతున్న వాల్మీకి శాంత

క్రీడలకు ప్రోత్సాహం

• హాస్టల్ విద్యార్థులకు క్రీడా పరికరాలు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం
• సంతోషం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు


టెన్నిస్ ఆడుతున్న హాస్టల్ విద్యార్థులు

వెల్దుర్తి, మార్చి 22(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక శ్రద్ధ చూపింది. విద్యార్థులకు మౌలిక వసతులు కల్పనకు శ్రీకారం చుట్టింది. హాస్టల్‌లో తాగునీరు ఏర్పాటు చేసింది. అలాగే ఫ్యాన్లు, డోర్లు, కిటికీలు, మరుగు దొడ్లకు మరమ్మతులు చేసేందుకు రూ.25 లక్షలు నిధులు మంజూరు చేసింది. అలాగే చదువుతో పాటు క్రీడా పరికరాలను కూడా ఏర్పాటు చేసింది.

పరికరాల అందజేత

విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్రీడా పరికరాలను అందజేస్తోంది. విద్యార్థుల సౌకర్యార్థం చెస్, క్యారమ్ బోర్డులు, టెన్నికాయిట్ రింగ్స్, షటిల్ కాక్ బ్యారెల్స్, షటిల్ బ్యాట్‌లు, షటిల్ నెట్‌లు, స్కిప్పింగ్ రోప్స్, డిస్కస్‌త్రో బాల్స్, షాట్‌పుట్, వాలీబాల్స్, నెట్స్, జావెలిన్ త్రో బాంబూ స్టిక్స్ వంటి క్రీడా పరికరాలు హాస్టల్‌కు అందజేసింది. దీంతో విద్యార్థులు తమ కిష్టమైన క్రీడల్లో రాణించేందుకు అవకాశం ఏర్పడింది.

క్రీడలతో మానసికోల్లాసం

విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా అవసరం. హాస్టల్ విద్యార్థులకు మేము ప్రతిరోజు క్రీడల్లో పాల్గొనేందుకు అవకాశం ఇచ్చాం. **- ఉస్మాన్, వార్డెన్, ఎస్సీ హాస్టల్, వెల్దుర్తి**

క్రీడలతో ఒత్తిడి దూరం

నిత్యం చదువుతో కుస్తీ పడే మాకు క్రీడలతో ఒత్తిడి దూరమవుతుంది. ఆటలు ఆడడం ద్వారా ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటాం. **- వినోద్ , విద్యార్థి**

రోజూ గంటపాటు క్రీడలు..

విద్యార్థులకు చదువుతో పాటు క్రీడల్లో పాల్గొనేందుకు విద్యాశాఖ అవకాశం కల్పించింది. ఈమేరకు రోజూ గంటపాటు క్రీడల్లో పాల్గొనేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. దీంతో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

మాన్యం ఆక్రమణ

పత్తికొండ టౌన్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): పత్తికొండ ప్రాంతంలో దేవుడి మాన్యాలు, ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని కాంగ్రెస్ ఇన్‌చార్జి క్రాంతి నాయుడు ఆరోపించారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలోని కన్యకాపరమేశ్వరి ఆలయం సముదాయంలోని నగరేశ్వరస్వామి ఆలచ సర్వేనెం.310/2లో 13 ఎకరాల భూమి ఆక్రమణలకు గురైందని ఆరోపించారు.

సారా తయారీ, విక్రయాలపై కేసులు

తుగ్గలి, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): సారా తయారు చేసినా, విక్రయించిన బైండోవర్ కేసులు నమోదు చేస్తామని పత్తికొండ ఎక్సైజ్ సీఐ విశ్వేశ్వరరావు, ఎస్ఐ సాయి ప్రవీణ్ హెచ్చరించారు. సారా విక్రయదారులను శనివారం తహసీల్దార్ రమాదేవి ఎదుట బైండోవర్ చేశారు. సారాను నిర్మూలించడమే ప్రభుత్వ ధ్యేయమని, ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.

లీకేజీ అరికట్టకుంటే తప్పదు వ్యథ..!



వేసవిలో తాగునీరు ఓ వైపు ప్రజలు అల్లాడుతుంటే అధికారుల నిర్లక్ష్యంతో తానీరు వృథా అవుతోంది. ఆస్పరికి నాగనాతనహళ్లి నీటి పథకం నుంచి సరఫరా అయ్యే తాగునీరు నగరూరు రోడ్డు వద్ద వృథాగా పోతోంది. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ హనుమంతప్ప దృష్టికి తీసుకెళ్లగా పైపులైన్ లీకేజీలను సరిచేస్తామని వివరణ ఇచ్చారు. **- ఆస్పరి**

వెంటిలేటర్ ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న ఏఐవైఎఫ్ అధ్యక్షుడు లింగప్ప

ఆదోని అగ్రికల్చర్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ మాత శిశు ఆసుపత్రిలో వెంటిలేటర్ ఏర్పాటు చేయాలని ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు లింగప్ప డిమాండ్ చేశారు. శనివారం కార్యాలయంలో పట్టణ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. రెండో ముంబైగా పేరుగాంచిన ఆదోనిలో ప్రభుత్వ ఆసుపత్రుల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. ప్రభుత్వాలు మారిన పేద ప్రజలకు సరైన వైద్యం అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఎంసీఎచ్ ఆసుపత్రిలో నవజాత శిశువులకు వెంటిలేటర్ సౌకర్యం లేకపోవడంతో ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి తమ చంటి పిల్లల ప్రాణాలను కాపాడుకుంటు న్నారన్నారు. గైనకాలజిస్టులు తక్కువగా ఉన్నారన్నారు. పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడంలేదని వాపోయారు. సీపీఐ పట్టణ కార్యదర్శి సుదర్శన్, విజయ్, గిరి కార్తీక్, రంజిత్ గౌడ్ పాల్గొన్నారు.

48మందికి ఉద్యోగాలు

ఆలూరు రూరల్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ నిర్వహించిన జాబ్ మేళాలో 48 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి, స్కిల్ డెవలప్మెంట్ అధికారి ఎల్ ఆనంద్ రాజ్‌కుమార్ తెలిపారు. వైఎస్‌కే ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్, గ్రీన్‌టెక్ ఇండస్ట్రీస్, యంగ్ ఇండియా ప్రతినిధులు ఇంటర్వ్యూలు చేశారని, 68 మంది నిరుద్యోగులు హాజరయ్యారన్నారు. కో ఆర్డినేటర్ వీరేష్, ట్రైనర్ మన్సూర్ అలీ పాల్గొన్నారు.



జాబ్ మేళాలో మాట్లాడుతున్న రాజ్ కుమార్

క్రీడలతో ఉల్లాసం


పోటీలను ప్రారంభిస్తున్న రూరల్ సీఐ పులిశేఖర్

తుగ్గలి, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని పత్తికొండ రూరల్ సీఐ పులిశేఖర్, జడ్పీ మాజీ చైర్మన్ బత్తిన వెంకట్రాముడు, సీపీఐ జిల్లాకార్యవర్గ సభ్యుడు నబీ రసూల్, టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటపతి అన్నారు. శనివారం రామలింగాయపల్లెలో క్రికెట్ పోటీలను ప్రారంభించారు. మండల కార్యదర్శి సుల్తాన్, ఏఐవైఎఫ్ నాయకుడు హనుమేష్ పాల్గొన్నారు.

25న వేలం పాటలు

మద్దికెర, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): మేజర్ గ్రామ పంచాయతీ వేలాలు ఈ నెల 25న నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ బండారు సుహాసిని, ఈవోఆర్‌డీ మద్దిలేటి స్వామి తెలిపారు. శనివారం మాట్లాడుతూ వారపు, దినసరి, బస్టాండు, కబేళాలకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి సుంకం వసూలు చేసుకునేందుకు పాటదారులు పంచాయతీకి ఎటువంటి అప్పు ఉండకూడదన్నారు. వారపు సంత, దినసరి, బస్టాండు వేలలానికి రూ.30వేలు, కమేలాకు రూ.5వేలు ధరావత్తు చెల్లించాలన్నారు. పాటదారులు సిండికేట్ అయితే వేలం పాటను రద్దు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సలహాదారులు బండారు ఆంజనేయులు ఉన్నారు.


మాట్లాడుతున్న సర్పంచ్ సుహాసిని

అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ

వెల్దుర్తి, మార్చి 22(ఆంధ్రజ్యోతి): అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ్-బి, పడాయి-బి శిక్షణ ఐసీడీఎస్ సీడీపీవో లూక్ నిర్వహించారు. శనివారం పీడీ నిర్మల శిక్షణను పరిశీలించారు. వెల్దుర్తి 15వ వార్డులో రామళ్లకోట సెక్టార్ అంగ న్వాడీలకు శిక్షణని చ్చారు. రాష్ట్ర కార్యదర్శి లలితమ్మ, సూపర్‌వైజర్లు సరస్వతమ్మ, శ్రీదేవి పాల్గొన్నారు.


శిక్షణను పరిశీలిస్తున్న పీడీ నిర్మల

ముగిసిన శిక్షణా తరగతులు

మద్దికెర, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): పౌష్టికాహారం ప్రాముఖ్యతపై అంగన్‌వాడీ కార్యకర్తలకు ఇచిచన శిక్షణ శనివారం ముగిసిందని పత్తికొండ ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో లలిత అన్నారు. ఎం.అగ్రహారం గ్రామం జడ్పీ పాఠశాలలో సీడీపీవో మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు గర్భిణులు, బాలింతలకు తక్కువ ఖర్చుతో అధిక పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకునే పద్దతులు వివరించాలని కోరారు.

పదో తరగతి విద్యార్థులకు గాయాలు

పత్తికొండ, మార్చి 22 (ఆంధ్రజ్యోతి):మండలంంలోని పత్తికొండ-హోసూరు రహదారిలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు పదో తరగతి విద్యార్థులకు గాయాలయ్యాయి. హోసూరుకు చెందిన వరుణ్‌తేజ్, రవికుమార్, పవన్‌తో పాటు పుచ్చకాయాలమాడకు చెందిన రవీంద్రయాదవ్ టీవీఎస్ మోపెడ్‌పై పత్తికొండ నుంచి హోసూరుకు వెళుతుండగా మోపెడ్ అదుపుతప్పి గాయ పడ్డారు. ఈ ప్రమాదంలో రవీంద్రయాదవ్, వరుణ్‌తేజ్‌కు తీవ్రగాయాలు కాగా రవికుమార్, పవన్‌లకు స్వల్ప గాయాలయ్యాయి. వీరిని పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.

పత్తికొండలో సబ్ కోర్టు ఏర్పాటు చేయాలి


వినతి పత్రం ఇస్తున్న అధ్యక్షుడు రంగస్వామి

పత్తికొండ టౌన్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): పత్తికొండలో సబ్‌కోర్టును ఏర్పాటు చేయాలని పత్తికొండ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రంగస్వామి, న్యాయవాది సత్యనారాయణ కోరారు. శనివారం కర్నూలులో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కుమారి బీఎస్ భానుమతిని, స్టేట్ బార్ అసోసియేషన్ సభ్యులు రవిగువేరా, కర్నూలు బార్ అసోసియేషన్ సభ్యులు కృష్ణమూర్తితో కలిసి వినతి పత్రం అందజేశారు. పత్తికొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 3,900 కేసులు పెండింగ్ ఉన్నాయన్నారు. అలాగే రెగ్యులర్ న్యాయధికారిని నియమించాలని కోరారు. అనంతరం జిల్లా న్యాయధికారి కబర్దిని కలిసి వినతి పత్రాలు సమర్పించారు.

ఫరూక్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే, తుగ్గలి నాగేంద్ర


ఫరూక్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే శ్యాంబాబు


మంత్రిని పరామర్శిస్తున్న తుగ్గలి నాగేంద్ర

పత్తికొండ/తుగ్గలి, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): మైనార్టీ మంత్రి ఫరూక్‌ను పత్తికొండ ఎమ్మెల్యే శ్యాంబాబు పరామర్శించారు. హైదరాబాద్‌లోని ఫరూక్ స్వగృహంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, రితీశ్‌రెడ్డితో కలిసి పరామర్శించారు.

• మంత్రి ఫరూక్ సతీమణి మృతి చెందడంతో టీడీపీ కార్యనిర్వహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర ఓదార్చారు. శనివారం హైద రాబాదులో మంత్రి ఫరూక్‌ని కలిశారు. ఆమె సహకారం తోనే మంత్రి రాష్ట్ర ప్రజలకు సేవ లందించారనీ ఆమె మృతి బాధాకర మన్నారు. మనోధైర్యంతో ప్రజాసేవ చేయా లని కోరారు. మనోధైర్యంతో ప్రజాసేవ చేయాలని కోరారు.

కర్ణాటక మిల్క్ పౌడర్ స్వాధీనం

ఆదోని, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): కర్ణాటకలోని అంగన్వాడీ సెంటర్లలో పంపిణీ చేసే ప్రభుత్వ మిల్క్ పౌడర్ 1,180 ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. మూడ పట్టణ సీఐ రామలింగమయ్య తెలిపిన మేరకు.. కర్ణాటక రాష్ట్రం కరిటిగా పట్టణానికి చెందిన మిల్క్ పౌడర్‌ను 20 బస్తాల్లో కర్నూలుకు కేఏ34బీ 8574 నెంబర్ వాహనంలో తరలిస్తున్నారన్న సమాచారం మేరకు ఆదోనిలో బసవేశ్వర సర్కిల్ వద్ద స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయంపై కర్ణాటక రెవెన్యూ శాఖకు, ఆదోని రెవెన్యూ శాఖకు సమాచారం అందించారు. ఆధారాలు లేకపోవడం వల్ల కేసు సమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రామలింగమయ్య తెలిపారు.


పోలీసులు స్వాధీనం చేసుకున్న ప్యాకెట్లు

వేలం వాయిదా


దేవనకొండలో మాట్లాడుతున్న అధికారులు

దేవనకొండ, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): పాటదారులు తక్కువగా పాడటంతో వేలంపాటలు వాయిదా వేశారు. శనివారం పంచాయతీ కార్యాలయంలో డీఎల్‌పీవో వీరభద్రప్ప, ఎంపీడీవో సూర్యనారాయణ సమక్షంలో వేలం పాటలు నిర్వహించారు. వారపు సంత రూ. 1.30 లక్షలకు పోయింది. బండ్లమెట్ట గతేడాది రూ.4 లక్షలు గాను ఈ ఏడాది రూ.1.20 లక్షకు పోగా, కబేళా గతేడాది రూ.80 వేలకు గాను ఈఏడాది రూ.15 వేలు తక్కువగా పాడటంతో వేలం పాటలను గురువారానికి వాయిదా వేసినట్లు అధికారులు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి రఫి, తదితరులు ఉన్నారు.

ఆదోని మార్కెట్ వేలం వాయిదా

ఆదోని టౌన్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): శనివారం నిర్వహించాల్సిన ఝాన్సీ లక్ష్మీబాయి కూరగాయల మార్కెట్ వేలాలు వాయిదా పడ్డాయి. కాంట్రాక్టర్లలో ఒక్కరు మినహా మిగిలిన వారు నిబంధనలు మేరకు సాల్వెన్సీని ఇవ్వకపోవడంతో 25వ తేదీకు వాయిదా వేస్తున్నట్లు కమిషనర్ కృష్ణ తెలిపారు. కాంట్రాక్టర్లతో కమిషనర్ చర్చించగా, వేలాలను జరపాల్సిందే అని టీడీపీ నాయకుడు బుద్దరెడ్డి, జయరాం, లక్ష్మీనారాయణ, తిమ్మప్ప వాదించారు. వారితో చర్చించిన అనంతరం వేలాలను వాయిదా వేశారు.

జార్ఖండ్ వాసి మృతి

ఆదోని రూరల్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సాదాపురంలో విద్యుదాఘాతంతో జార్ఖండ్ వాసి జయరాం పాతర్ (24) మృత్యువాత పడ్డాడు. వివరాల మేరకు.. జార్ఖండ్ రాష్ట్రం పూరి సింహం జిల్లా లోదా సోలీ గ్రామానికి చెందిన జయరాం పాతర్ రెండు సంవత్సరాలుగా ఆదోని పరిసర ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసే పనిలో పని చేస్తునాడు. శనివారం స్తంభాలను ఏర్పాటు చేస్తుండగా, తీగలు తగిలి కిందకు పడ్డాడు. స్థానికులు ఏరియా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. విద్యుత్ ఏఈ చెన్నయ్య మాట్లా డుతూ కాంట్రాక్టర్ ఎల్‌సీ తీసుకోలేదన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ సీఐ నల్లప్ప తెలిపారు.



ఏప్రిల్ 13న ప్రవేశ పరీక్ష

ఆలూరు, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులాల్లో ప్రవేశాలకు ఏప్రిల్ 13న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మనోరాజు శనివారం తెలిపారు. ఐదో తరగతి, మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ ఇంగ్లీషు మీడియంలో ప్రవేశాలు ఉన్నాయన్నారు.

రీసర్వే వేగవంతం చేయండి

మద్దికెర, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): రీసర్వే వేగవంతం చేయాలని తహసీల్దార్ హుశేన్‌సాహెబ్, రీసర్వే డీటీ యువరాజు అన్నారు. శనివారం పెరవలి గ్రామంలో రీసర్వేను పరిశీలించారు. 50 శాతం పూర్తయిందని, ఇంకా 5వేల ఎకరాలకు పైగా సర్వే చేయాలన్నారు.

ప్రజా సమస్యలపై పోరాటం

ఆలూరు రూరల్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పరిష్కరించే వరకు నిరంతరం పోరాటం చేస్తామని సీపీఎం నాయకులు రాధాకృష్ణ, హనుమంతు, నారాయణ స్వామి అన్నారు. శనివారం ఆలూరులోని వడ్డెగేరి, శ్రీరామ టెంపుల్ కాలనీలో ప్రజాచైతన్య యాత్ర నిర్వహించారు. ఆలూరులో పది రోజుల ఒకసారి మాత్రమే తాగునీరు సరఫరా అవుతోందదన్నారు. మైనా, కృష్ణ, విఠల్, వీరేశ్ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో రైతులకు లాభాలు


అవగాహన కల్పిస్తున్న ఏవో శివశంకర్

హాలహర్వి, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): రైతులు పకృతి వ్యవసాయంతో అధిక లాభాలు పొందవచ్చని ఏవో శివశంకర్ అన్నారు. శనివారం వెలుగు కార్యాలయంలో పొదుపు మహిళలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ప్రకృతి వ్యవసాయాన్నిప్రోత్సహించాలని కోరారు. ఏపీఎం శివయ్య, వెలుగు సీసీలు ఆంజనేయులు, మహిళా సమైక్య లీడర్లు పాల్గొన్నారు.

ఎలా ఉంటే అలాగే ఆన్‌లైన్ చేయాలి

మద్దికెర, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): తమ భూముల కొలతలు ఎలా ఉంటే అలాగే ఆన్‌లైన్ చేయాలని మండలంలోని హంపా, బొమ్మనపల్లి, కొత్తపల్లి గ్రామాల రైతులు కోరారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రవి, డీటీ యువరాజును కార్యాలయంలో కలిశారు. ఏళ్ల నుంచి భూములు అనుభవిస్తున్నామనీ ఇప్పుటు లేవంటున్నారని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఇష్టానుసారంగా కొలతలు వేశారనీ ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు రమేష్ నాయుడు, రామాంజులు తదితరులు ఉన్నారు.

రైతుల ఆర్థికాభివృద్ధే సహకార బ్యాంకు లక్ష్యం

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

• ఆలూరు కేడీసీసీబీ మేనేజర్ రవి ప్రకాష్



ఆలూరు, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే కేడీసీసీ బ్యాంక్ లక్ష్యమని ఆలూరు బ్రాంచ్ మేనేజర్ తెలిపారు.

ప్రశ్న: బ్యాంకు ద్వారా ఇప్పటి వరకు ఎన్ని రుణాలు ఇచ్చారు?

జవాబు: కర్షక జ్యోతి పథకం ద్వారా దీర్ఘకాలిక రుణాల కింద ఆలూరు, ఆస్పరి, చిప్పగిరి, హాలహర్వి, హోళగుంద మండలాల రైతులకు రూ.350 కోట్లు ఇచ్చాం.

ప్రశ్న: రుణాల వసూళ్ల పరిస్థితి?

జవాబు: ఇప్పటిదాకా రూ.125 కోట్లు వసూలు చేశాం. రుణాలు చెల్లించని వారికి నోటీసులు జారీ చేశాం. స్పందించని వారి ఆస్తులు జప్తు చేస్తాం. తాజాగా ఏరూరు గ్రామంలో రుణం చెల్లించని రైతు ట్రాక్టరు స్వాధీనం చేసుకున్నాం.

ప్రశ్న: రైతులకు ప్రభుత్వం కొత్త పథకం ఏమైనా ప్రవేశ పెట్టిందా?

జవాబు: కేంద్ర సహకార బ్యాంకు రైతుల ఆర్థికాభివృద్ధి కోసం ల్యాండ్ డెవలప్‌మెంట్ పథకం ద్వారా ఎకరాకు రూ.1.45 లక్షల చొప్పున రూ.20 లక్షల వరకు రుణం ఇస్తుంది. ఇప్పటివరకు ఈ పథకం ద్వారా రూ.2 కోట్ల మేర రుణాలు అందించాం. తద్వారా రైతులు పొలాలను అభివృద్ధి చేసుకునేందుకు అవకాశం ఉంటుంది.

ప్రశ్న: దళారుల ద్వారానే రుణాల మంజూరు అవుతాయనే ఆరోపణలు ఉన్నాయి?

జవాబు: అలాంటిదేమీ లేదు. అర్హులైన రైతులు నేరుగా బ్యాంకుకు వచ్చి రుణాల కోసం దరఖాస్తు చేసుకుంటే మంజూరు చేస్తాం. రైతులు ఎవరూ దళారులను ఆశ్రయించవద్దు.

ప్రశ్న: సహకార బ్యాంకు పరిధిలో ఎంత మంది రైతులు ఉన్నారు?

జవాబు: 5 మండలాల పరిధిలో మొత్తం 20వేల మంది రైతులు ఉన్నారు

కనిపించని కాడెద్దులు

● వ్యవసాయంలో పెరిగిపోయిన యాంత్రీకరణ
● తగ్గు ముఖం పట్టిన జోడెద్దులు

గోనెగండ్ల, మార్చి 22(ఆంధ్రజ్యోతి): కాడెద్దులు కనిపించకుండా పోతున్నాయి. వ్యవసాయంలో పెరిగిన యాంత్రీకరణతో పల్లెల్లో కాడి కట్టే రైతులు తక్కువయ్యారు. గోనెగండ్ల మండలంలో దాదాపు 16 వేల మంది రైతులు ఉన్నారు. పదేళ్ల క్రితం గోనెగండ్ల మండలంలోని ప్రతి రైతు ఇంట కాడెద్దులు ఉండేవి. పొలం పనుల్లో కాడెద్దులను వాడటం తోపాటు పొలం పనులు లేని సమయంలో పట్టణాలకు బాడుగకు వెళ్లేవారు. దీంతో కుటుంబ పోషణ కూడా సాగేది. ప్రస్తుతం ట్రాక్టర్ల వినియోగం పెరిగింది. వ్యవసాయంతోపాటు ఇతర పనులకు వాడుకోవడంతో ఎద్దులను తగ్గించుకుంటూ పోతున్నారు. దీంతో గ్రామాల్లో గతంలో మాదిరి ఎద్దులు కనిపించడం లేదు. ఐదేళ్ల క్రితం గోనెగండ్ల మండలంలో అధికారిక లెక్కల ప్రకారం 12000 ఎద్దులు ఉండేవి. ప్రస్తుతం అవి గ్రామాల్లో 8500కు పడిపోయాయి.

ట్రాక్టర్ దెబ్బకు:

ఆధునిక సాంకేతికత పెరగడంతో ఎద్దుల పట్ల మక్కువ తగ్గిపోయింది. ట్రాక్టర్‌పై మోజు పెరిగింది. దీంతో బ్యాంక్‌లు కూడా ట్రాక్టర్లు తీసుకునేవారికి రుణాలు మంజూరు చేస్తున్నాయి. దీంతో రైతులు కొనడానికి ఆసక్తి చూపుతున్నారు. గోనెగండ్ల మండలంలో దాదాపు 1500 ట్రాక్టర్‌లు ఉన్నాయి. ఇక గోనెగండ్లలోనే దాదాపు 200 ట్రాక్టర్లు ఉన్నట్లు తెలుస్తోంది. ఒక్కొక్కరు రెండేసి ట్రాక్టర్‌లు తీసుకు వస్తున్నారంటే ట్రాక్టర్‌పై ఎంత మోజు ఉందో అర్థం చేసుకోవచ్చు.


పొలం పనులు చేస్తున్న జోడెద్దులు(ఫైల్)


పొలంలో ట్రాక్టర్‌తో పనులు చేస్తున్న దృశ్యం

ప్రభుత్వం పశువుల ఆదరణ పథకం పెట్టాలి



మా గంజహళ్లి గ్రామంలో ప్రతి రైతు ఇంట ఎద్దులు, ఆవులు ఉండేవి. అయితే నేడు అవి కనిపించకుండా పోయాయి. పశువులను కాసేందుకు ప్రతి గ్రామంలో పశువుల కాపరులు ఉండేవారు. ఇప్పుడు వారు లేరు. పశువులు లేవు. పెద్ద రైతుల ఇండ్లలో నాలుగైదు కాడెద్దులు ఉండేవి. ప్రభుత్వం పశువుల ఆదరణ పథకం ప్రవేశపెట్టి వాటి సంఖ్యను పెంచాలి.

\- రాముడు, రైతు

మా కుటుంబంలో నాలుగు కాడెద్దులు ఉండేవి



మా కుటుంబంలో నాలుగు కాడెద్దులు ఉండేవి. మా కుటుంబానికి 80 ఎకరాల పొలం ఉంది. కాలం గడిచే కొద్దీ వ్యవసాయంలో యాంత్రీకరణ పెరిగింది. పొలం మాత్రం అలాగే ఉంది. కాని కాడెద్దులు లేవు. అంతా ట్రాక్టర్‌తోనే పనులు.

\- కేవీ.కృష్ణారెడ్డి,
మాజీ ఎంపీపీ, వేముగోడు

మంత్రాలయంలో కిక్కిరిసిన భక్తులు


శ్రీమఠం ప్రాంగణంలో రద్దీగా ఉన్న భక్తులు

మంత్రాలయం, మార్చి 22(ఆంధ్రజ్యోతి): రాఘవేంద్ర స్వామి దర్శనార్థం వచ్చిన భక్తులతో మంత్రాలయం కిక్కిరిసింది. వేద పండితుల మంత్రోచ్ఛరణాలు, మంగళవా యిద్యాల మధ్య రాఘవ్రేంద స్వామి మూల బృందావనానికి బంగారు కవచం సమర్పణతో పాటు విశేష పుష్పాంకరణ సేవచేశారు. శనివారం పాల్గుణ అష్టమి శుభదినాన్ని పురస్కరించుకొని పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు ఆధ్వర్యంలో పండితులు బృందావానానికి సుప్రభాతం, నిర్మల విసర్జనం, క్షీరాభిషేకం, తులసి అర్చన, విశేష పంచామృతాభిషేకం నిర్వహించారు. బంగారు, వెండి, పట్టువస్త్రాలు, బెంగళూరు నుంచి తెచ్చిన ప్రత్యేక పుష్పాలు, బంగారు కవచంతో అలంకరించారు.

మఠానికి విరాళం

మంత్రాలయం, మార్చి 22(ఆంధ్రజ్యోతి): రాఘవేంద్రస్వామి మఠానికి బెంగళూరుకు చెందిన మంజునాథ్ అనేభక్తుడు రూ. లక్ష దైనందిక సేవ, రూ. 50వేలు అన్నదానానికి, హుబ్లీకి చెందిన రాఘవేంద్ర ప్రహ్లాద జోషి అనే భక్తుడు రూ. రెండులక్షలు సంపూర్ణ సేవకు విరాళంగా ఇచ్చినట్లు మఠం ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్లు వెంకటేష్ జోషి, సురేష్ కోణాపూర్ తెలిపారు. శనివారం వేర్వేరు సమయాల్లో వారు కుటుంబ సమేతంగా రాఘవేంద్ర స్వామిని దర్శించుకుని విరాళం ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ అనంతపురాణిక్, గిరిధర్, నరసింహ దేశాయ్, శ్రీపాధ ఆచార్ పాల్గొన్నారు.

నేటి నుంచి శ్రీమన్ న్యాసుధ మంగళ మహోత్సవం

ఏర్పాట్లను పూర్తిచేసిన శ్రీమఠం అధికారులు


పుష్పాలతో ఏర్పాటు చేసిన సభా వేదిక

మంత్రాలయం, మార్చి 22(ఆంధ్రజ్యోతి): రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా శ్రీమన్ న్యాసుధ మంగళ మహోత్సవం- 2025ను ఆదివారం ప్రారంభించనున్నారు. ఈనెల 23,24 తేదీల్లో నిర్వహించే మంగళ మహోత్సవానికి వివిధ మఠాలకు చెందిన 22 మంది పీఠాధిపతులు, వేద పండితులు, విద్వాంసులు తరలిరానున్నారు. ఇందుకోసం శ్రీమఠం ప్రాంగణంలోని ఊంజల మంటపాన్ని సభా వేదికగా ప్రత్యేక పుష్పాలతో తీర్చిదిద్దారు. సుధ గ్రంథం అనువాదం, విద్వాంసుల ఉపన్యాసాలు, వాక్యార్థ గోష్టి వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

నకిలీ విత్తనాలతో నష్టపోయాం


వేరుశనగ కాయలను చూపుతున్న రైతులు

కోసిగి, మార్చి 22(ఆంధ్రజ్యోతి): నకిలీ వేరుశనగ విత్తనాలతో తీవ్రంగా నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కోసిగి చెందిన రైతు దుద్ది కోసిగయ్య మాట్లాడుతూ కోసిగిలోని ఉరుకుంద రోడ్డులో తెలంగాణ రాష్ట్రం అయిజకు చెందిన కొందరు వ్యక్తులు దుకాణాలు ఏర్పాటు చేసుకుని నకిలీ వేరుశనగ విత్తనాలు విక్రయించారని వాపోయాడు. తనకు సంబంధించిన నాలుగెకరాల పొలంలో క్వింటా రూ.12వేల ప్రకారం నాలుగు క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలు కొనుగోలు చేశానని, కనీసం మొక్కకు పట్టుమని పది కాయలు కూడా రాలేదన్నారు. సుమారు నాలుగెకరాలకు కలిపి రూ.లక్ష పెట్టుబడి పెట్టాననీ, ఇప్పుడు రూ.30వేలు పంటపై దిగుబడి రాలేదన్నారు. ఒక ఎకరాకు 8 నుంచి పది సంచుల్లోపే దిగుబడి వచ్చిందని, గతంలో ఎకరాకు 30 నుంచి 40 సంచులు వచ్చేవన్నారు. నకిలీ విత్తనాల కారణంగానే తీవ్రంగా నష్టపోయామని రైతు కన్నీటి పర్యంతమయ్యాడు. తానొక్కటి కాదనే మండలంలో చాలా మంది రైతులు వీరి దగ్గర వేరుశనగ విత్తనాలు కొనుగోలు చేసి తీవ్రంగా నష్టపోయారన్నారు. నకిలీ విత్తనాలు అమ్మిన వ్యక్తులపై వ్యవసాయశాఖ అధికారులు చర్యలు తీసుకుని న్యాయం చేయాలని ఆ రైతు దుద్ది కోసిగయ్య తెలిపారు.

మౌలాలి స్వామి ఉరుసు ప్రారంభం

మంత్రాలయం, మార్చి 22(ఆంధ్రజ్యోతి): మండలంలోని మాధవరంలో వెలసిన మౌలాలి స్వామి ఉరుసు ఘనంగా ప్రాంభమయ్యాయి. శనివారం గంధంలో భాగంగా స్వామి వారికి జెండాను ఆవిష్కరించారు. ఉదయం నుంచి స్వామివారికి భక్తులు నైవేద్యాన్ని ఊరేగింపుతో వచ్చి సమర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కవాలి, సంగీత కచేరీ, భక్తిపాటలు ఆకట్టుకున్నాయి.

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు


మాట్లాడుతున్న డీఎల్‌పీవో నూర్జహాన్

మంత్రాలయం, మార్చి 22(ఆంధ్రజ్యోతి): రాష్ట్రప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛంధ్ర, స్వచ్ఛ దివస్‌లో అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని ఆదోని డివిజన్ పంచాయతీ అధికారి నూర్జహాన్ హెచ్చరించారు. శనివారం మంత్రాలయం ఎస్‌డబ్ల్యూసీ పీసీ కేంద్రంలో ఎమ్మిగనూరు, కోసిగి, పెద్దకడబూరు, మంత్రాలయం, మండల ఈఓఆర్‌డీలు, గ్రామకార్యదర్శులకు శిక్షణ ఇచ్చారు. షెడ్ నిర్వహణ, పొడి, తడి చెత్త సేకరణపై చర్చిం చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ చేపట్టాలని సూచించారు. దీనిపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదన్నారు. గ్రామాల్లో పరిశుభ్రత పాటించేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మంత్రాలయం సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, ఈఓఆర్‌డీ ప్రభావతిదేవి, హరూన్ రశీద్, విజయలక్ష్మి, జయరామ్, వేణుగోపాల్, ఇస్రత్ భాషా, మహేష్, స్వామినాథన్,లక్ష్మీదేవి, వీరేష్, రామకృష్ణ, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

కార్మికులకు జీతాలు ఇవ్వాలి: మంత్రాలయం మండలంలో పని చేస్తున్న స్వచ్ఛ భారత్ కార్మికులకు రావాల్సిన 11 నెలల జీతాలు చెల్లించి ఆదుకోవాలని స్వచ్ఛభారత్ కార్మికులు కోరారు. శనివారం స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్ శిక్షణకు వచ్చిన డీఎల్‌పీవో నూర్జహాన్ సమావేశాన్ని కార్మికులు అడ్డుకునేందుకు యత్నించారు. అనంతరం వారు మాట్లాడుతూ మంత్రాలయంలో స్వచ్ఛభారత్‌లో భాగంగా చెత్త నుంచి సంపద సృష్టించడంలో తాము కీలకపాత్ర పోషించామని, గత 11 నెలలుగా జీతాలు రావడం లేదన్నారు. జీతాలు అడిగినందుకు తమను విధుల నుంచి తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్వచ్ఛ భారత్ కార్మికులు పద్మ, చిట్టి, జీవమ్మ పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎండీ అంజిబాబు

ఎమ్మిగనూరు టౌన్, మార్చి 22(ఆంధ్రజ్యోతి): విద్యుత్ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎండీ అంజిబాబు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో భీమేష్ చౌదరి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఉపాధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ విద్యుత్ రంగంలో జీవో 41ని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్నికల ముందు కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేస్తామని, అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు అవుతున్నా విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయకపోవడం శోచనీయమన్నారు. ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అనంతరం యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మిగనూరు అధ్యక్షుడిగా ప్రవీణ్‌కుమార్, కార్యదర్శిగా జావిద్, సభ్యులను ఎన్నుకున్నారు. సమావేశంలో కాంట్రా క్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

నేడు వైద్య శిబిరం

ఎమ్మిగనూరు, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరు పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆవరణలో ఆదివారం వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు బసవేశ్వర వీరశైవ లింగాయతి సంక్షేమ సంఘం అధ్యక్ష,కార్యాదర్శులు నాగరాజు గౌడ్, మూర్తి, ట్రెజరర్ పరమేశప్ప, సభ్యులు గూళెప్ప, ఆళె ఈరన్న తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ బసవేశ్వర వీరశైవ లింగాయతి సంక్షేమసంఘం, జంగమ ఉమామహేశ్వర సంఘం ఆధ్వర్యంలో కర్నూలుకు చెందిన ఓ ప్రైవేటు ఆసుపత్రి ఆధ్వర్యంలో గుండె, ఎముకలు, చెవి, ముక్కు, గొంతు సంబంధిత సమస్యలకు చికిత్స చేయనున్నట్లు తెలిపారు. ఈ శిబిరం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

కోసిగి దొరల ఇంట్లో సినిమా షూటింగ్



సినిమా షూటింగ్‌లో పాల్గొన్న హీరోయిన్ ఆనంది, షూటింగ్‌ను తిలకిస్తున్న జనాలు

కోసిగి, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): కోసిగిలోని దొరల వంశస్థులకు చెందిన ఇంట్లో శనివారం పీపుల్ మీడియా ఫ్యాక్టరీ వారి ఆధ్వర్యంలో గరివిడి లక్ష్మి సినిమా షూటింగ్ చిత్రీకరించారు. సినిమా డైరెక్టర్లు, కొరియోగ్రాఫర్లు కీర్తిప్రసాద్, గౌరి నాయుడు జాము, టీజీ విశ్వప్రసాద్ ఆధ్వర్యంలో గరివిడి లక్ష్మి సినిమాను తెర కెక్కిస్తున్నారు. సినిమా షూటింగ్‌లో భాగంగా కోసిగి దొరల వంశస్థులైన శ్రీనివాసు దొర, మురళి దొర ఇంట్లో సర్పంచ్‌తో సీన్‌కు సంబంధించి హీరోయిన్ ఆనందిపై సన్నివేశాన్ని చిత్రీకరించారు. సినిమా షూటింగ్ జరుగుతున్న విషయం తెలుసుకున్న కోసిగి ప్రజలతో పాటు వివిధ గ్రామాల ప్రజలు, కౌతాళం పెద్దకడుబూరు మండలాల నుంచి ప్రజలు తరలివచ్చారు. పది రోజులుగా కోసిగి, కౌతాళం తదితర ప్రాంతాల్లో గ్రామీణ ప్రాంతాలకు సంబంధించి సినిమా షూటింగ్‌ను చిత్రీకరిస్తున్నట్లు డైరెక్టర్లు, కెమెరామెన్లు, కోరియాగ్రాఫర్లు తెలిపారు. సినిమా షూటింగ్‌లో కోసిగి వాసులకు సినీ బృందం సభ్యులు అధిక ప్రాధాన్యం ఇచ్చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏఎస్ఐ తిరుపాల్ నాయక్, కానిస్టేబుల్ మనోజ్‌గౌడు, పోలీసు బందోబస్తు నిర్వహించారు.

డంపు యార్డును తొలగించాలి


డంపుయార్డు వద్ద ఆందోళన చేస్తున్న సీపీఐ నాయకులు

ఎమ్మిగనూరు రూరల్, మార్చి 22(ఆంధ్రజ్యోతి): ప్రమాదకరంగా మారిన డంపుయార్డును మరొక చోటుకు తరలించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి రంగన్న డిమాండ్ చేశారు. శనివారం సోగనూరు రోడ్డులో ఉన్న డంపుయార్డు దగ్గర జోగిని కాలనీ ప్రజలతో కలిసి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డంపుయార్డును ఆనుకొని టిడ్కో గృహాలు, జోగి కాలనీలు ఉన్నాయన్నారు. డంపుయార్డులో చెలరేగే మంటల వల్ల ప్రమాదకర పొగ వెలువడుతుందన్నారు. ఈ పొగను పీల్చుకొని ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు మల్లికార్జునగౌడు, నరసింహులు, రాజు, యల్లప్ప కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాకు అంతరాయం

ఎమ్మిగనూరు టౌన్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో కొన్ని ప్రాంతాలలో నీటి సరఫరాకు ఆదివారం అంతరాయం కలుగుతుందని మునిసిపల్ కమిషనర్ గంగిరెడ్డి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ కొండవీటి ప్రాంతంలో గల నీటి సరఫరా పైప్‌లైన్ మరమ్మతుల కారణంగా ఆదివారం ముగతి పేట, ఎన్‌టీఆర్ కాలనీ, నాలుగవ వార్డు పరిధిలోని కాలనీలకు నీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. సోమవారం యథావిధిగా నీటి సరఫరా అవుతుందన్నారు. కాలనీవాసులు సహకరించాలని కోరారు.

ఏఈ కార్యాలయాన్ని మార్చాలి


రీసర్వే డీటీకి వినతిపత్రం ఇస్తున్న సీపీఎం నాయకులు

పెద్దకడబూరు , మార్చి 22(ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరు నుంచి పెద్దకడబూరు విద్యుత్‌శాఖ ఏఈ కార్యాలయాన్ని మార్చాలని సీపీఎం మండల కార్యదర్శి తిక్కన్న, సీఐటియూ మండల కార్యదర్శి ఈరన్న డిమాండ్ చేశారు. శనివారం తహసీల్దారు కార్యాలయంలోని రీ సర్వే డీటీ లలిత కుమారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రెగ్యులర్ ఏఈని నియమించడం తోపాటు విద్యుత్ సబ్ స్టేషన్‌కు ప్రహరీ నిర్మించాలన్నారు. గ్రామాల్లో కొన్ని ఇళ్లపై ఉన్న విద్యుత్ వైర్లను తొలగించాలన్నారు. రైతులు డీడీ కట్టిన బోరు మోటార్లకు కనెక్షన్ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి దేవదాసు, రైతులు పాల్గొన్నారు.

కోసిగి నుంచి భారీగా శ్రీశైలానికి..


శ్రీశైలానికి వాహనాల్లో వెళ్తున్న కోసిగి ప్రజలు

కోసిగి, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): ఉగాది పండుగను పురస్కరించుకుని మండల కేంద్రమైన కోసిగితో పాటు అన్ని గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు, కుటుంబ సభ్యులతో కలిసి వాహనాల్లో శ్రీశైలానికి బయలుదేరి వెళ్తున్నారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఉగాది పండుగ ముందు శ్రీశైలంలో మల్లికార్జునస్వామి, భ్రమరాంబ అమ్మవార్ల దర్శించుకోవడం కోసం భక్తులు తరలివెళ్తారు.

చలివేంద్రం ప్రారంభం

గోనెగండ్ల, మార్చి 22(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం దగ్గర శనివారం తహసీల్దార్ కుమారస్వామి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం


చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న టీడీపీ నాయకులు

నందవరం, మార్చి 22(ఆంధ్రజ్యోతి): మండలంలోని హాలమర్తి గ్రామంలో సీఎం చంద్రబాబు చిత్రపటానికి శనివారం టీడీపీ ఎస్సీ సీనియర్ నాయకులు ప్రభుదాస్ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు ఎస్సీ వర్గీకరణకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని అన్నారు. కార్యక్రమంలో ఆంధ్రయ్య, దావీదు పాల్గొన్నారు.

సీఎంకు కృతజ్ఞతలు

ఎమ్మిగనూరు టౌన్,మార్చి 22(ఆంధ్రజ్యోతి): బేడ బుడగ జంగాలను గుర్తించి సీఎం చంద్రబాబు నాయుడు మమ్మల్ని ఎస్సీ హోదా కలిస్తూ అసెంబ్లీలో తీర్మానించడం హర్షించదగ్గ విషయమని బేడ బుడగ జంగాల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్రాక్షల దస్తగిరి అని అన్నారు. శనివారం బేడ బుడగ జంగం కాలనీ యువకులు అంతా కలసి చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, పురందేశ్వరి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. 30 సంవత్సరాల పోరాట ఫలితం ఇప్పుడు మమ్మల్ని ఎస్సీలుగా గుర్తించిన ప్రభుత్వానికి ధన్యావాదాలు అన్నారు.

పచ్చని చెట్లు... మోడుబారాయి


గాజులదిన్నె, హెచ్ కైరవాడి రహదారి మధ్య ఎండిపోయిన చెట్లు

గోనెగండ్ల, మార్చి 22(ఆంధ్రజ్యోతి): మండలం కొందరు గుర్తుతెలియని వ్యక్తులు చేసే పనుల కారణంగా చెట్లు మోడుబారిపోయాయి. పచ్చదనం కనిపించకుండా పోతోంది. గోనెగండ్ల నుంచి కర్నూలుకు వెళ్లే రహదారిలో, గాజులదిన్నె నుంచి హెచ్ కైరవాడి వరకు రహదారికి ఇరువైపులా వందలాది పచ్చని చెట్లు కనిపించేవి. అయితే రహదారికి ఇరువైపులా ఉన్న పచ్చని చెట్లు ఆకు రాలిపోయి కొమ్మలు ఎండిపోయి మోడుబారి పోతున్నాయి. పచ్చదనం కనిపించడం లేదు. కొందరు గుర్తు తెలియని వ్యక్తులు చెట్ల వేర్లకు విషద్రావణం పోయడం వల్లనే చెట్లు మోడుబారి పోతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వారు చెట్ల కొమ్మలను కొట్టుకొని అమ్ముకోవడం కోసం ఈ దారుణానికి పూనుకుంటున్నట్లు తెలుస్తోంది. అధికారులు స్పందించి మొక్కలు నాటి సంరక్షించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ఆగిపోయిన వంట గది నిర్మాణం


చెట్నహళ్లిలో నిలిచిపోయిన వంట గది

మంత్రాలయం, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చెట్నహళ్లి గ్రామంలో జడ్పీ ఉన్నత పాఠశాలలో వంట గది నిర్మాణం అర్ధాంతరంగా ఆగిపోయింది. గత ఎనిమిదేళ్ల క్రితం గది నిర్మాణానికి ప్రారంభించినా ఇంత వరకు పూర్తి కాలేదు. దీంతో పాఠశాల గదినే వంటశాలగా మార్చే శారు. అయితే బిల్లులు రాకపోవడమే ప్రధా న కారణం. మైనర్ పనులు పూర్తి చేస్తే గది అందుబాటులోకి వస్తుందని ఉపాధ్యాయులు చెబుతున్నారు. అధికారులు స్పందించి అర్ధాంతరంగా ఆగిపోయిన వంట గది నిర్మాణాన్ని పూర్తి చేయాలని తల్లిదం డ్రులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.